

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 317 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 14, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# ఊపందుకున్న.. ఉపపోరు !

**రాజకీయ వేడి రగులుతుంది.. సానుభూతిని ప్రజలు బలపరిచేనా!**

**అభివృద్ధి అంటూ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి**

**జూబ్లీహిల్స్ ప్రాంతం ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందింది**

**కష్ట కాలాలలో ప్రభుత్వాలకు ఫండింగ్ చేయగల ప్రాంతం**

**జూబ్లీహిల్స్ ప్రాంతం చెల్లించే పన్నులు అత్యంత విలువైనవి**

**జూబ్లీహిల్స్ ఎన్నికల పోరుతో రాజకీయాలపై ప్రభావం ఉండదు**

**కుల రాజకీయాలకు తెరలేపుతున్నారా**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివాదాస్పద వాక్యాలు అనుమానాలకు దారితీస్తున్నాయి**

**జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అన్ని పార్టీలు పైస పంచకుండా ముందుకు సాగాలి**

**డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయని డాక్టర్ బరిగెల శివ తన అభిప్రాయాన్ని వెల్లడించారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణం ఉప ఎన్నికల పోరుకు దారి తీసినప్పటికీ రాష్ట్రంలో ఎన్నికలు అనివార్యమవుతున్న సందర్భాల్లో రాజకీయ పార్టీలలో ఒక్కసారిగా అనూహ్యమైన మార్పులు సంభవించబడుతూ పార్టీల మార్పులు అనుకోకుండానే జరిగిపోతున్నాయని తీవ్రంగా విమర్శించారు.టికెట్లు ఆశించినోళ్ళు ఒకసారిగా బంగపాటు కలగడంతో నిరుత్సాహంలో ఉంటుండమే కాకుండా సొంత పార్టీ బలపరిచిన నాయకులను ఓడించడానికి కూడా వెనకాడడం లేదని గుర్తు చేశారు.మట్టుకైతే శాసనసభ్యుల మరణాంతరం ఉపఎన్నిక అనేది నిర్వహించకుండా కుటుంబ సభ్యులలో ఎవరైనా ఒకరిని ఏకగ్రీవంగా ఎన్నిక చేసి అన్ని రాజకీయ పార్టీలు నూతన ఉరవడితో కూడిన రాజకీయ సంస్కృతిని బలపరచాల్సింది పోయి గతంలో మాదిరిగానే ఎన్నికల నిర్వహిస్తూ బలబలాలను ప్రదర్శించుకోవడం కోసం రాజకీయ పార్టీల గొప్పతనంగా మారిపోయిందన్నారు.ఏ పార్టీ గెలిచిన ప్రస్తుత రాజకీయాలపై పెద్దగా ప్రభావం ఉండదని స్పష్టంగా తెలుస్తుందన్నారు.జూబ్లీహిల్స్ ప్రాంతం అనగానే అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతంగా గుర్తుకు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రాష్ట్రంలో ఆర్థిక

- మిగతా 2లో..



**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## సంక్షేమ హాస్టల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ

**బీ.సీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాల అత్యవసర పనులకు 60 కోట్లు కేటాయింపు : సీ.ఎం రేవంత్ రెడ్డి**

జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)

బీ.సీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో అత్యవసర పనులకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ.ఎం.ఆర్.ఎఫ్) నుంచి 60 కోట్ల రూపాయలు కేటాయించింది. ఈ నిధులను హాస్టళ్లలో డైట్ ఛార్జీలు, తాత్కాలిక సిబ్బంది జీతాల విడుదల, హాస్టళ్లలో మోటార్ల మరమ్మతులు, ఇతర అత్యవసర పనులకు వినియోగించుకునే వెసులుబాటు కలిగించింది. హాస్టళ్లకు కేటాయించిన నిధుల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయా శాఖల సీనియర్ అధికారులకు అందజేశారు. బీ.సీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ గృహాలు, విద్యా సంస్థలపై ఐ.సీ.సీ.సీ.లో ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హాస్టళ్లలో ఉంటున్న

- మిగతా 2లో..



## ఇచ్చిన హామీలకు రేవంత్ మంగళం

**వారికి చెక్ పెట్టాలంటే బిఆర్ఎస్ గెలవాలి**

**కారు-బుల్డోజర్ ఫైట్‌లో మనదే గెలుపు**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**

6



## జైళ్లశాఖ పనితీరు అద్భుతం

**ఖైదీలకు బీమా..కుటుంబ సభ్యులకు రుణాలు**

**ఖైదీల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లల్లో చదువులు**

**చర్లపల్లి జైలను సందర్శించిన కేంద్రమంత్రి**

**డిజి సౌమ్యా మిశ్రాను అభినదించిన మంత్రి బండి సంజయ్**

6



## బెంగాల్ తరహాలో జార్ఖండ్‌లో ఘటన

**రాంచిలో 14 ఏళ్ల బాలికపై గ్యాంగ్ రేప్**

**ఐదుగురు దుండగులను అరెస్ట్ చేసిన పోలీసులు**

రాంచి,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):


అమ్మాయిలు బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ఆడవారిపై అఘాయిత్యాలు జరుగుతున్నాయి. బెంగాల్ మెడికోపై అత్యాచార ఘటన మరవక ముందే జార్ఖండ్‌లో ఓ ఘటన కలచివేసింది. ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా.. కామాంధుల్లో మార్పు రావడం లేదు. పశ్చిమ బెంగాల్ లో ఓ వైద్య విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ జరిగింది. ఈ ఘటన మరువక ముందే తాజాగా జార్ఖండ్ లో అదే తరహా ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జార్ఖండ్ రాజధాని రాంచీలోని రతు ప్రాంతంలో 14 ఏళ్ల బాలిక తన కుటుంబంతో నివాసం ఉంటుంది. అయితే ఆదివారం ఆ బాలికపై కామాంధులు కాటేశారు. రాత్రి సమయంలో 9 మంది వ్యక్తులు ఆ బాలికపై అత్యాచారం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేశారు. సోమవారం పలు ప్రాంతాల్లో పోలీసులు దాడులు నిర్వహించి ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. బాలికకు వైద్య పరీక్షలు కూడా నిర్వహించామని పోలీస్ సూపరింటెండెంట్ ప్రవీణ్ పుష్కర్ తెలిపారు. మిగిలిన నలుగురు నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్పీ తెలిపారు. అలానే నిందితులపై పోక్సో చట్టంలోని వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశామని రతు పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి అధికారి రాం నారాయణ్ సింగ్ తెలిపారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఊపందుకున్న ఉపపోరు

మొదటి పేజీ తరువాయి




సంక్షోభం సృష్టించబడి, తుఫానుల వల్ల పలు ప్రాంతాలకు తీవ్రమైన నష్టం వాటిల్లేలా చేస్తున్న సందర్భాల్లో జూబ్లీహిల్స్ ప్రాంతంలోని సినీ తారలు ఇతర సంపన్నులు ప్రభుత్వాలకు పండింగ్ చేసేంత సంపన్నులతో కూడిన ప్రాంతంగా అభివృద్ధి చెందబడిందన్నారు.ప్రస్తుతం జరగనున్న ఉప ఎన్నికల్లో ప్రభుత్వం తరఫున అభ్యర్థి నవీన్ యాదవ్ ఓటర్ కార్డులు పంచుతున్నాడని దానివల్ల క్రిమినల్ కేస్ నమోదు చేయబడినట్లుగా సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుందన్నారు. దానితోపాటు అధికార పార్టీ అన్ని రకాల భల ప్రయోగాలను ఉపయోగిస్తూ ఓట్ల జాబితాను తార్మార్ చేస్తున్నారని పలుచోట్ల రూమర్లు వినిపిస్తున్నాయన్నారు.కొన్నిచోట్ల ప్రభుత్వానికి చెందిన ప్రధాన నాయకులు జూబ్లీహిల్స్ పెద్దలను ప్రలోభాలకు గురించి గురి చేస్తున్నారని పెద్ద ఎత్తున ప్రచారాలు సాగుతున్నాయన్నారు. ఇదంతా కేవలం అధికార పార్టీని బలపరుచుకోవడం కోసం, గెలిపించుకోవడం కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా అధికార పార్టీ భావిస్తుంటే ప్రతిపక్షం మాత్రం ప్రభుత్వం దివంగత శాసనసభ్యులు గోపీనాథ్ కుటుంబానికి తీరని అన్యాయం చేసే విధంగా జూబ్లీహిల్స్ ప్రాంత ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నారన్నారు.వాస్తవానికి 2023 శాసనసభ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రాంతం మొత్తం బీఆర్ఎస్ పార్టీని బలపరిచిన తీరు అందరికీ గుర్తుందన్నారు.మాజీ అభ్యర్థి ఎండి హజారుద్దీన్ ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం కూడా రాజకీయంలో భాగమేనని ప్రతిపక్ష పార్టీ నేతలు విమర్శిస్తున్నారన్నారు.ప్రతి కుటుంబానికి పెద్దదిక్కు ఒకరు ఉంటారని రాజకీయ పరిపక్వత కలిగిన ప్రతి నాయకుడు అర్థం చేసుకోవాల్సింది పోయి సానుభూతిపై బలమైన పోటీని చేస్తూ ఎలాగైనా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన మాగంటి సునీతను ఓడించాలని సొంత పార్టీ నేతలే అధికార పార్టీతో కుమ్మక్క అవుతున్నట్లుగా పలుచోట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఎన్నికల నిర్వహణ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు సజావుగా సాగే విధంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలతో ఎన్నికల సరళి ఎన్నికల నియమావళి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికలకు నాందిగా మారే ఆస్కారం ఉందని దానికోసమైనా నిజాయితీతో కూడిన ఎన్నికలు నిర్వహించబడాలని సూచించారు.సానుభూతిని అడ్డుకోవాలంటే అధికార పార్టీ అభివృద్ధి అనే పదాన్ని ముందుకు తీసుకొస్తూ జూబ్లీహిల్స్ ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తుందని తెలిపారు.జూబ్లీహిల్స్ ప్రాంతం హైదరాబాదులో సంపూర్తిగా అభివృద్ధి చెందబడిన ప్రాంతంగా ఎప్పుడో స్థిరపడిందని అడపాదడపా మినహాయిస్తే హైదరాబాదులో మొట్టమొదట అభివృద్ధి చెందిన ప్రాంతంగా గుర్తింపు సంపాదించుకుందన్నారు.సంపన్నులకు కొదవలేని నియోజకవర్గంగా గుర్తింపు పొందిన జూబ్లీహిల్స్ లో జరుగుతున్న ఉప ఎన్నికల్లో ప్రభుత్వ పార్టీ గాని ప్రతిపక్ష పార్టీ గానీ ఇతర పార్టీలు పైస ప్రభావాన్ని ఏ స్థాయిలో కొనసాగిస్తారో వేచి చూడాలన్నారు.ఏ నియోజకవర్గంలోనైనా ఉప ఎన్నికలు నిర్వహించబడుతున్న సందర్భాలలో ప్రధాన నాయకులంతా అట్టి నియోజకవర్గంలో వాళ్ల వాళ్ల అభ్యర్థిని బలపరుస్తూ ప్రచారాలు చేస్తుండడం ఆనవాయితీ అన్నారు.ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సానుభూతికి అభివృద్ధి అనే పదానికి మధ్య సాగుతున్న పోరులో అభ్యర్థుల వ్యక్తిగత స్వభావం చాలా ప్రధానమైనదని ఎన్నికల ముందు ఎన్ని హామీలు ఇచ్చిన ఎన్నికలయ్యాక ప్రజలను మోసగించడం ప్రస్తుత రాజకీయాల్లో ట్రెండ్గా మారిపోయిందని అలాంటిది ప్రజాప్రయోజనార్థం ప్రజలు ఎలాంటి నేతలను బలపరుస్తారో గెలిపిస్తారో గమనించాల్సిన వారమై ఉన్నామన్నారు.జూబ్లీహిల్స్ ప్రజలు ఓటర్ లిస్ట్ లపై పెను అనుమానాలను వ్యక్తపరుస్తున్నారని దానికి పూర్తి బాధ్యత ఎన్నికల నిర్వహిస్తున్న జిల్లా అధికారి ముందస్తుగానే ఓటర్ లిస్ట్ జాబితాలను పకడ్బందీగా పొందుపరిచి ప్రజా సమక్షంలో పొందుపరచాలని సూచించారు.అత్యంత సుందరీ కరణమైన జూబ్లీహిల్స్ ని చెలాయించడానికి ప్రయత్నం చేస్తున్న నాయకులు ఎవరు అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు.జోరందుకున్న పార్టీల మార్పుతో టికెట్లు ఆశించి బంగపడిన నాయకులు అందరూ వాళ్ళ వాళ్ళ కార్యకర్తలతో అనునాయ వ్యక్తులతో పార్టీలు మారే ఆస్కారం ఎక్కువగా కనిపిస్తుందన్నారు.అధికార పార్టీ నుండి జూబ్లీహిల్స్ టికెట్ ఆశించి బంగపడిన హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ టికెట్ రాకపోవడంతో నిరాశలో ఉన్నట్లు తెలుస్తుందన్నారు.బిజెపి పార్టీ ప్రధాన శ్రేణులు బొంతు రామ్మోహన్ కు టికెట్ కేటాయించి బరిలో నిలపాలని యోచిస్తున్నట్లు పలు మాధ్యమాల్లో వీక్షిస్తున్నామన్నారు.అభివృద్ధి అనే పేరుతో అన్ని పార్టీలు ప్రచారం చేస్తున్నాయని ప్రధానంగా భర్తను కోల్పోయిన మహిళలను సొంత పార్టీ శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులకు గురి చేయొద్దని సూచించారు.పార్టీలు, పదవులు, నాయకత్వ పదవులు ఈరోజు ఉంటాయి రేపు పోతాయి కానీ మానవత్వపు విలువలు ఎల్లకాలం నిలబడేలా స్వలాభాలను ఆశించకుండా నిజాయితీని బలపరచవలసిందిగా జూబ్లీహిల్స్ ప్రజల్ని కోరుతున్నామన్నారు.ఎన్నికలు సజావుగా సాగేనా పైస ప్రభావం పెరిగేనా అంటూ అప్పుడే ప్రచారాలు జోరందుకున్నాయన్నారు.జూబ్లీహిల్స్ ప్రాంతం చాలా ఖరీదైన ప్రాంతంగా స్థిరపడి ఉండగా ఓటర్ సభ్యులు డబ్బులు ఆశిస్తారా అంటూ మాధ్యమాల్లో పలు ప్రశ్నలు సంధించబడుతున్నాయన్నారు.ఈ విధంగా కష్టకాలంలో ప్రజలకు నిత్యవసరాలతో పాటు నిధులను అందించగల సంపన్నులు ఉన్న ప్రాంతం నిధుల కొరతకు ఏ మాత్రం కొదవ లేనట్టుగా ఉంటుండగా హైదరాబాదుకు అతి ప్రధానమైన ప్రాంతంగా ఉంటున్న జూబ్లీహిల్స్ పైసా ప్రభావాన్ని ఆశిస్తుందా చూడాలన్నారు.ప్రతి ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీయైనా ముందస్తుగా తెలియజేసేది అభివృద్ధని అలాంటిది ప్రస్తుతం జూబ్లీహిల్స్ ప్రాంతాన్ని గమనించినట్లయితే తెలంగాణ రాష్ట్రంలో అత్యంత విలువైన సొమ్ముతో కూడిన పన్నులు చెల్లిస్తున్న ప్రాంతం అదేనన్నారు.సానుభూతికి పట్టం కడతారా కుల ప్రాతిపదికలను బలపరుస్తారా ప్రజల నిర్ణయించుకోవాలన్నారు.గెలిచిన ఓడిన ప్రస్తుత రాజకీయాలపై ఎలాంటి ప్రభావం ఉండబోదని సూచిస్తూ కేవలం రాజకీయాల బలాబలాలను ప్రభావితం చేసుకోవడం కాకుండా రాజకీయ పరిపక్వతను అభివృద్ధి చేయండి అంటూ పిలుపునిచ్చారు.అలాగే రాజకీయ నిజాయితీకి పునాదులు వేయండి అంటూ సూచించారు.అభివృద్ధి పేరున ప్రజలకు అశలు రేపకూడదని పేర్కొన్నారు.సామాజిక వర్గ ప్రాతిపాదికన కోసం ప్రభుత్వ పక్షం ప్రతిపక్షం గోల్మాల్ సన్నిహిత్యాన్ని కుదుర్చుకోవద్దని అలాంటిది రాజకీయ దుర్బుద్ధికి రాజకీయ వ్యతిరేకతకు నిదర్శనం లాంటిదన్నారు.ఆశించిన స్థాయిలో ఫలితాలు ఉండబోతాయా అధికార పార్టీ బల ప్రయోగాలను ఉపయోగిస్తాయా చూడాలన్నారు.జూబ్లీహిల్స్ ప్రజలు మాత్రం నిజాయితీని బలపరచాలని తెలిపారు. దుక్కసాగరంలో ఉన్న కుటుంబంపై జాలి చూపనున్న జూబ్లీహిల్స్ ప్రజలంటూ కితాబిచ్చారు.ఉప ఎన్నికలను ఉన్నతంగా నిర్వహించండంటూ ఎన్నికల అధికారులకు సవాల్ విసిరారు.అన్నిటికి మించి జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఆంధ్ర వాసుల స్థిరపాటు అత్యంత ప్రభావం చూపబోతుందని జూబ్లీహిల్స్ ప్రాంతంలో స్థిరపడ్డ ఆంధ్రవాసుల ఓటర్ లిస్ట్ జాబితా వెల్లడిస్తుందన్నారు.ఏది ఏమైనా ఉప ఎన్నికల పోరులో న్యాయాన్ని గెలిపించడానికి ధర్మాన్ని రక్షించడానికి ప్రజాస్వామ్యవాదాన్ని బలపరచడానికి రాజ్యాంగబద్ధంగా ఎన్నికల నిర్వహించబడడానికి అవసరమైతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలవడానికి వెనకాడబోమని తెలియజేశారు.

## సే.నో.టు.డ్రగ్స్ పోస్టర్ ఆవిష్కరణ



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

హనుమకొండ జిల్లాలో సే. నో. టు. డ్రగ్స్" కార్యక్రమం భాగంగా, జిల్లా మరియు మండల స్థాయిలలో డ్రగ్ దుర్వినియోగ నిర్మూలనకు సంబంధించి పలు అవగాహన కార్యక్రమాలు ప్రణాళిక చేయబడ్డాయి. ఈ సందర్భంగా హనుమకొండ గౌరవ జిల్లా కలెక్టర్ స్నేహా శబరేష్, డి.ఆర్.డి.ఓ, డి.ఆర్.డి.ఏ , సి.పి.ఓ, వ్యవసాయ అధికారి, మహిళా, శిశు, వయోవృద్ధులు వికలాంగుల సంక్షేమ అధికారి (డి.డబ్ల్యూ.ఓ) , ప్రజా సంబంధాల అధికారి (డి.పి.ఆర్.ఓ) , ఎఫ్.ఆర్.ఓ. కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సిబ్బంది కలిసి,సే నో టు డ్రగ్స్ పోస్టర్లను ఆవిష్కరించారు.

## సంక్షేమ హాస్టల్స్ పై ప్రత్యేక శ్రద్ధ

మొదటి పేజీ తరువాయి





విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ముఖ గుర్తింపుకు ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు. పూర్తి స్థాయి డేటా, జవాబుదారీతనం ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. “విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతను తెలుసుకునేందుకు యాప్‌ను ఉపయోగించాలి. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన నాణ్యమైన, పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలి. దాంతో వారికి లభించే కేలరీలను తెలుసుకోవాలి. హాస్టల్ విద్యార్థులకు అందించే యూనిఫాంలు, పుస్తకాలు సకాలంలో సక్రమంగా అందేలా సీనియర్ అధికారులు చూసుకోవాలి. హాస్టళ్లలో ఉన్న సౌకర్యాలు, ఇతర వసతులు, వాటి నిర్వహణకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు డాష్‌బోర్డ్‌లో అప్‌లోడ్ చేయాలి. హాస్టళ్లలోని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రతి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులను హాస్టళ్లతో అనుసంధానించాలి. హాస్టళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలి. అత్యవసర సమయాల్లో వైద్యులు విద్యార్థులకు అందుబాటులో ఉండాలి. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు తరచుగా హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చూడాలి..” అని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. బీ.సీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లకు స్కాలర్‌షిప్‌లు, సిబ్బంది జీతాలు, డైట్ ఛార్జీలు, నిర్మాణ ఖర్చులు, ఇతర ఖర్చులు, బకాయిల చెల్లింపు, హాస్టళ్ల నిర్వహణకు అయ్యే నెలవారీ ఖర్చులు, బకాయిల చెల్లింపుకు అవసరమైన మొత్తానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమర్పించాలని ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు , సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ ని ఆదేశించారు. హాస్టళ్ల కోసం కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి నిధులను సమీకరించాలని, వాటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు.24 గంటలూ ఆన్‌లైన్‌లో వైద్యులు అందుబాటులో ఉండేలా హాట్‌లైన్ ఏర్పాటు చేయాలని, పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి ఎడ్ టెక్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. హాస్టల్ విద్యార్థులకు అందించే సేవలను సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని, ఉద్దేశపూర్వకంగా చేసే తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. వీటన్నింటికీ అవసరమైన యాప్‌లను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.సమీక్షకు ముందు సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ హాస్టళ్లలోని పరిస్థితులపై ప్రజెంటేషన్ ఇచ్చారు. సమీక్షలో రాష్ట్ర బీ.సీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ , ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, ముఖ్యమంత్రి సలహాదారు వేం. నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నరు.

## భూ పరిహారం డిపాజిట్ చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్రాజెక్టులో భాగంగా భూ సేకరణ పూర్తయిన పరకాల డివిజన్ పరిధిలోని పరకాల, దామెర, శాయంపేట మండలాలకు చెందిన 10 గ్రామాల రైతులకు పరిహారం చెల్లించేందుకు జాతీయ రహదారుల శాఖ డిపాజిట్ చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163 జి ప్రాజెక్టులో భాగంగా పరకాల డివిజన్ పరిధిలో భూసేకరణలో భాగంగా సేకరించిన భూములకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో జాతీయ రహదారుల శాఖ వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ కీర్తి భరద్వాజ్ , అధికారులు సోమవారం సమావేశమయ్యారు. ఆర్బిట్రేషన్ ఆర్డర్స్ ఇచ్చిన కూడా ఇంకా ఈ మండలాల పరిధిలోని 10 గ్రామాలకు చెందిన 110 కేసులలో మొత్తం పరిహారం రూ. 7.52 కోట్లు, బావులు చెట్లు తదితర స్ట్రక్చర్ కి సంబంధించి రూ. 6.50 కోట్లు రావాల్సి ఉండగా వీటిపై కలెక్టర్ సమీక్షించారు. రైతులకు అందించాల్సిన పరిహారం సంబంధించి త్వరగా డిపాజిట్ చేయాలని కలెక్టర్ సూచించారు. కాగా పరిహారం పొందిన తర్వాత కూడా కొందరు రైతులు భూమి మోకాపై ఉండి పంటలు వేసుకున్నారని, ఆ భూములను జాతీయ రహదారుల శాఖకు అప్పగించాలని ఎన్.హెచ్.పిడి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సూపరింటెండెట్ జగత్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కమలాపూర్‌లో భారీ సాయం కుంభకోణం

### రూ.1.86 కోట్ల స్వాధీనం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కమలాపూర్ మండలంలోని సాంబశివ డ్రై మిల్‌లో జరిగిన భారీ సాయం కుంభకోణం వెలుగులోకి వచ్చింది. దాదాపు రూ. 1.86 కోట్ల ప్రజా నిధులను మోసపూరితంగా విత్‌డ్రా చేసిన ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. సంబంధిత అధికారులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస్ అనే వ్యక్తి షాయంపేట మండల ఐకేపీ సెంటర్‌లో తప్పుడు పత్రాలు సిద్ధం చేసి, నకిలీ రైతుల పేర్లతో ట్రక్ ఫీడ్ సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో 12 మంది నకిలీ రైతుల పేర్లపై రూ. 1.86 కోట్ల నిధులు విత్‌డ్రా చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ మోసం బయటపడడంతో ఆదివారం షాయంపేట పోలీస్ స్టేషన్‌లో ఏఓ సహా 21 మందిపై కేసులు నమోదు చేశారు. నిందితుడు శ్రీనివాస్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సమాచారం. అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయని తెలుస్తోంది. పోలీసులు సంబంధిత ఖాతాలను, పత్రాలను స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఐకేపీ సెంటర్, డ్రై మిల్ నిర్వహణలో ఉన్న లావాదేవీలపై కూడా విచారణ జరుగుతోంది. అధికారులు ఈ కుంభకోణంలో మరికొంతమంది ఉద్యోగులు, మధ్యవర్తులు పాత్ర ఉందా అన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు. జిల్లా పరిపాలన అధికారులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా నిధులను దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎవరూ తప్పించుకోలేరు అని అధికార వర్గాలు స్పష్టం చేశాయి. బెజ్జంకి శ్రీనివాస్ పరారీలో ఉండగా, ఆయనను అరెస్ట్ చేయడానికి పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## అడవిలో సగంకాలిన మహిళ మృతదేహం..

**నాగర్‌కర్నూల్,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

జిల్లాలోని పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట గ్రామం సమీపంలోని అటవీప్రాంతంలో సగం కాలిన ఒక మహిళ మృతదేహం గుర్తించారు. అడవిలో దుర్వాసన వస్తోందని గుర్తించిన గ్రామస్థులు దగ్గరగా వెళ్లి చూసే సరికి ఈ దృశ్యం కనబడింది. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించగా, పెంట్లవెల్లి పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహం తీవ్రంగా కాలిపోవడంతో మహిళ ఎవరో గుర్తించడం సాధ్యంకాలేదు. శరీరం పక్కన ఎలాంటి వస్తువులు లభించకపోవడంతో పోలీసులు మృతురాలి గుర్తింపు కోసం సమీప పోలీస్ స్టేషన్లకు సమాచారాన్ని పంపించారు. అలాగే మిస్సింగ్ కేసుల రికార్డులను కూడా పరిశీలిస్తున్నారు. మహిళ హత్యకు గురై ఉంటుందా, లేక ఆత్మహత్య చేసుకుందా అనే కోణాల్లో పోలీసులు విచారణ చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని ఫోరెన్సిక్ బృందం పరిశీలించి ఆధారాలను సేకరిస్తోంది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనతో మంచాలకట్ట పరిసర ప్రాంతాల్లో భయాందోళన నెలకొంది. అడవుల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతుండటం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.

## నా రిటైర్మెంట్ జీవితం సమాజ సేవకు అంకితం : ఆర్మీ గ్రూప్ కెప్టెన్ జి.జే రావు




**జై భీమ్ న్యూస్ (హన్మకొండ) :**

గ్రూప్ కెప్టెన్ జి. జె. రావు కార్గిల్ వార్ యుద్ధ, మాజీ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పి.ర్.ఓ కాజిపేట్ గవర్నమెంట్ బాయ్స్ స్కూల్ లో చదివి ఉన్నత స్థాయికి ఎదిగినందుకు ఆ స్కూల్ లో చదివే పదవ తరగతిలో ఫస్ట్, సెకండ్ ర్యాంక్ విద్యార్థులకు నగదు పురస్కారం, సర్టిఫికెట్స్ ఈ రోజు అక్టోబర్ 13 వ తేదీ పంచినారు. అయన ఉద్దేశ్యం విద్యార్థులు ప్రేరేపణ చెంది ఉన్నత స్థాయికి ఎదగాలని. అయన తన రిటైర్డ్ జీవితాన్ని సమాజ సేవకి అంకితం చేస్తున్నారు. రైతుల విద్యార్థుల ఆత్మ హత్య నివారణకి అయన రచించిన పుస్తకాన్ని మాజీ రాష్ట్ర ముఖ్య మంత్రి కే.సి. ఆర్. రిలీజ్ చేశారని అన్నారు. ఈ రోజు జి జె రావ్, మాజీ విద్యార్థి జయదేవ్, సుధాకర్ నగేష్, గుర్రపు సుధాకర్ జి. జే రావు భార్య పుష్ప స్కూల్ హెడ్ మాస్టర్ ఫ్రాన్సిస్ విద్యార్థులకు నగదు పురస్కారములు, సర్టిఫికెట్స్ రేవంత్, యువరాజ్, హర్షవర్ధన్, వరప్రసాద్, దీపక్, గౌతమ్ సాయి లకు పంపిణి చేసారు. ఈ సందర్బంగా జి.జె రావ్ మాట్లాడుతూ పట్టుదలతో, స్వయంకృషితో ఏదైనా సాధించవచ్చని తెలిపారు. మాతృదేవో భవ, పితృ దేవో భవ, గురు దేవో బ్రహ్మ ఆచారాలను పాటించమని చెప్పారు. మొబైల్ ఫోన్ కు బానిస అయ్యి ఆరోగ్యం, క్యారెక్టర్ పాడు చేసుకోవద్దన్నారు. హెచ్.ఎం ఫ్రాన్సిస్, జి.జె రావు ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.

## టీ.హబ్ ప్రతినిధులతో జూమ్ మీటింగ్ నిర్వహించిన కే.యూ ఉన్నత అధికారులు




**జై భీమ్ న్యూస్ ( కే.యూ క్యాంపస్) :**

టి.హబ్ ప్రతినిధులు నేడు నిర్వహించిన జూమ్ సమావేశంలో కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స లర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం పాల్గొన్నారు. టి.హబ్, కాకతీయ యూనివర్సిటీ మధ్య అవగాహనా ఒప్పందంలో పొందుపర్చాల్సిన అంశాలు, ఇరు వర్గాల బాధ్యతలు, సమయ లక్ష్యం,విద్యార్థులకు అందించవలసిన నైపుణ్య శిక్షణలు, వాటిలో భాగస్వాములు మరియు వారి బాధ్యతలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి, ఆచార్య టి.సవితా జ్యోత్స్న, డాక్టర్ బొల్లం కిరణ్, డాక్టర్ సిద్ధార్థ్, టి.హబ్ నుంచి స్వప్న గొర్రెపాటి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మధుసూదనాచారి జన్మదిన వేడుకలు



**జై భీమ్ న్యూస్ ( హన్మకొండ )**

తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం, హనుమకొండ జిల్లా స్వర్ణకార సంఘం సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ తొలి శాసన సభాపతి,శాసన మండలి విపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి జన్మదిన వేడుకలను సోమవారం హనుమకొండ టైలర్ స్ట్రీట్ లో బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు, హనుమకొండ జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు పానుగంటి శ్రీధర్ ఆధ్వర్యంలో కేక్ కోసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి, రాష్ట్ర బులియన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జక్కోజు కొటేశ్వరా చారి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ లు మాట్లాడుతూ సిరికొండ మధుసూదనా చారి భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతి అభ్యుదయానికి కృషి చేయాలని,నిరంతరం ప్రజా సేవలో నిలవాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు వీణవంక సదానందం, కొత్త గట్టు బ్రహ్మం, శ్రీరామోజు సతీష్,ఆకోజు సురేందర్ రావు,సిద్దోజు వీరన్న,జక్కోజు సతీష్,ఆసం రవి చారి,మనోజ్,ఉదయ్,బొజ్జ రాము,సిద్దోజు రమేష్,మునిగంటి కిరణ్,బ్రహ్మం,సాంబరాజు అంకయ్య, వేల్పుల ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సంఘటన శ్రియన్ అభియాన్ పార్టీ పునర్నిర్మాణానికి మొదటి అడుగు






**పారదర్శకత, నిబద్ధత, సామర్థ్యం ఉండేలా నూతన అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ తెలిపిన ఎ.ఐ.సి.సి అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ ..**
**బి.ఆర్.ఎస్ కా డొఖా కార్డ్ ను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించాలన్న ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, కడియం...**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

పారదర్శకత,నిబద్ధత సామర్థ్యం ,కార్యకర్తల అభిమానం కలిగిన వారికే సముచిత స్థానం కాంగ్రెస్ పార్టీలో ఉంటుందని వరంగల్ , హన్మకొండ జిల్లాల ఏ.ఐ.సీ.సీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ అన్నారు.సోమవారం రోజున హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో వరంగల్ ఎం.పీ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తో కలిసి సమీక్ష సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐ.పీ.ఎస్ అధికారి కే.ఆర్ నాగరాజులి ... ఏ.ఐ.సీ.సీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ మాట్లాడుతూ ఈ అభియాన్ ముఖ్యంగా జిల్లా కాంగ్రెస్ కమిటీలను (డీసీసీస్) బలోపేతం చేయడం కోసం. జిల్లా అధ్యక్షుల ఎంపిక విధానంలో పారదర్శకత, నిబద్ధత, సామర్థ్యం ఉండేలా పునఃసంఘటనా కార్యక్రమం చేపడుతున్నాం అని ఆయన వెల్లడించారు. డీ.సీ.సీ అధ్యక్షులను ఎంపిక చేసే క్రమంలో పార్టీ కార్యకర్తలు, మాజీ పదవిదారులు, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, సివిల్ సొసైటీ సభ్యులు,సీనియర్ నాయకుల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ అభియాన్ ద్వారా అధికారం కేవలం కొంతమందికి మాత్రమే పరిమితం కాకుండా,ఎస్సీ, ఎస్టీ, ఓ బీ.సీ , మైనారిటీలు, మహిళలు, యువత వంటి అన్ని వర్గాలకు నాయకత్వావకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే ప్రతి పౌరుడు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయవచ్చునని . వినయంతో, దూరదృష్టితో, ప్రజల సమస్యల పట్ల నిబద్ధత కలిగిన నాయకులను మీరు సూచించండి. పార్టీ పునర్నిర్మాణంలో మీ పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని అన్నారు. నూతన అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ ప్రతి నియోజకవర్గ ముఖ్య నేతలతో సంప్రదింపులు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ఈ నెల 17వ తేదీన ఉదయం 10:00 గం.లకు హన్మకొండ డి.సి.సి భవన్ నందు ఎ.ఐ.సి.సి అబ్జర్వర్ నవ జ్యోతి పట్నాయక్ అధ్యక్షతన వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులతో ముఖ్య నేతలతో నూతనంగా డి.సి.సి అధ్యక్షుల నియామకం సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహించబడును. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలందరూ ఇటీవల డి.సి.సి భవన్ లో విడుదల చేసిన బి.ఆర్. ఎస్ కా డొఖా కార్డ్ ను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీ.పీ.సీ.సీ ప్రధాన కార్యదర్శిలు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఈ.వి శ్రీనివాస్ రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కే.ఆర్ దిలీప్ రాజ్ ,హన్మకొండ కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి తో పాటు రాష్ట్ర,జిల్లా,మండల,డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాస్కామ్ సంస్థ, హార్ట్ ఫుల్ నెస్ ఇనస్టీస్యూట్ లతో ఒప్పందాలు కుదుర్చుకున్న కే.యూ






**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్ ) :**

విద్యార్థుల్లో అకాడమిక్ నైపుణ్యాలతో పాటు జీవ, జీవన, వ్యక్తిత్వ నైపుణ్యాల అభివృద్ధికి విశ్వవిద్యాలయం కృషి చేస్తోంది" అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా, విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో హైదరాబాద్, తెలంగాణా కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (న్యాస్కం) సంస్థ తో ఒక సంవత్సరం కాలానికి అవగాహనా ఒప్పందం (ఎం.ఓ.యూ) కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దడం, అభివృద్ధి చెందుతున్న నూతన సాంకేతికతలపై శిక్షణ ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ శిక్షణల ద్వారా విద్యార్థులు వివిధ సాంకేతిక రంగాలలో సర్టిఫికేషన్లు పొందటమే కాకుండా, దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను సొంతం చేసుకునే అవకాశం కలుగుతుందని వైస్ చాన్సలర్ తెలిపారు. అదే విధంగా కాకతీయ విశ్వవిద్యాలయం %-% హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ మధ్య ఒప్పందం అక్టోబర్ 13, 2025 న కాకతీయ విశ్వవిద్యాలయం, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ మధ్య ఒక సంవత్సరం కాలానికి అవగాహన ఒప్పందం (ఏం.ఓ.యు) కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా కేయూ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది మానసిక, ఆధ్యాత్మిక, సామాజిక, భావోద్వేగ అభివృద్ధికి తోడ్పడే అనేక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులలో జీవిత నైపుణ్యాలు, విలువలు, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో బాటు ధ్యానం, యోగా, పాలారిటీ టెక్నిక్స్, డీ-అడిక్షన్ శిక్షణలు, శాస్త్ర సాంకేతికత, కమ్యూనిటీ వెల్ఫేర్ కార్యక్రమాలు, అధ్యాపకుల కోసం ప్రత్యేక శిక్షణలు ఉంటాయని అన్నారు. ఈ ఒప్పందం ద్వారా కేయూ విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకొని, సమాజానికి సేవ చేయగల నాయకులుగా ఎదగగలుగుతారనీ, కే.యూ హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ కలిసి విద్యా రంగంలో విలువల ఆధారిత మార్గదర్శకతను స్థాపించేందుకు ఈ ఒప్పందం ఒక మైలురాయిగా నిలుస్తుందనీ అన్నారు. ప్రతీ సంవత్సరం విశ్వవిద్యాలయంలో 10 నుంచి 12 కార్యక్రమాలను నిర్వహించే ప్రణాళిక ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఆయా సంస్థల ప్రతినిధులతో అవగాహనా ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ కార్యక్రమం లో సైన్సు విభాగాల డీ.న్ ఆచార్య జి.హనుమంత్, కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ భిక్షాలు, ఆచార్య వాసుదేవ రెడ్డి, ఆచార్య మల్లికార్జున రెడ్డి, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి, సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ కోలా శంకర్, డాక్టర్ బొల్లం కిరణ్, డాక్టర్ సిద్ధార్థ, విశ్రాంత ఆచార్యులు ఆచార్య జి.దామోదర్, ఆచార్య జి.అచ్చయ్య, హార్ట్ ఫుల్‌నెస్ ఇన్నిట్యూట్ బాధ్యులు డాక్టర్ అనంత మాధవ మోహన్ తదితరాలు పాల్గొన్నారు.

# కాజీపేటలో ఘనంగా నారాయణ పాఠశాలల మాస్టర్ ఆరేటర్ గ్రాండ్ ఫినాలే

**హన్మకొండ జిల్లా (కాజీపేట) జై భీమ్ న్యూస్**

నారాయణ పాఠశాలల ఆధ్వర్యంలో జోనల్ స్థాయిలో నిర్వహించిన "యంగ్ స్పీకర్ %-% మాస్టర్ ఆరేటర్ గ్రాండ్ ఫినాలే" పోటీలు సుబేదారిలోని ఐశ్వర్య కన్వెన్షన్ హాల్‌లో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణ గ్రూప్ జోనల్ డిజిఎం రిజ్వానా ఇమ్రాన్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ ్ర పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు వక్తృత్వాన్ని అభ్యసించడం చాలా అవసరం. విషయ పరిజ్ఞానం, శోధన, ప్రేరణ మరియు ఆత్మవిశ్వాసం కలయికతో మంచి స్పీకర్‌గా ఎదగవచ్చు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో వేదిక భయాన్ని తొలగించి, పబ్లిక్ స్పీకర్లుగా ఎదగడానికి దోహదం చేస్తాయి. అందుకే నారాయణ గ్రూప్ ప్రతి సంవత్సరం మాస్టర్ ఆరేటర్ కాంటెస్ట్ నిర్వహిస్తోంది అని ఆమె అన్నారు. ఈ పోటీలలో కాజీపేట, జనగాం, హన్మకొండ, హంటర్ రోడ్ బ్రాంచ్‌లకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ, కాజీపేట మండలాల వైద్యాధికారులు నెహ్రూ నాయక్, మనోజ్ కుమార్, కోఆర్డినేటర్లు ఆకుల సాయికృష్ణ, శ్యామల, శిరీష, ప్రిన్సిపాళ్లు తేజావత్ అనిత, అలేఖ్య, ఫర్హాన, మమత, అకడమిక్ డీన్ రాకేష్, వి.పీలు అనూష, మౌనిక, ఏఓలు, సిబ్బంది, ఆపరేటర్ హ్యారీ రాజన్, పి.ఇ.టి ఘనశ్యామ్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# పెంచిన డిగ్రీ ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో యూనివర్సిటీ విద్యార్థుల భారీ ధర్నా





**వైస్ ఛాన్సలర్ కార్యాలయం ముందు ధర్న. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రదర్శన - ధర్నా నిర్వహించిన విద్యార్థులు**

**జై భీమ్ న్యూస్ (కే. యూ క్యాంపస్)**

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో పెంచిన డిగ్రీ ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) హన్మకొండ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో యూనివర్సిటీలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విద్యార్థులు భారీ ప్రదర్శనను నిర్వహించి అనంతరం వైస్ ఛాన్సలర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నాను ఉద్దేశించి హన్మకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వంశీ, రంజిత్ లు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు అర్జున్ లు మాట్లాడారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ ఫీజులను భారీగా పెంచి విద్యార్థులను యూనివర్సిటీ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో గత సంవత్సరం ఎగ్జామినేషన్స్ వరకు ఎగ్జామ్ ఫీ, రిజిస్ట్రేషన్ ఫీ, రికగ్నైజేషన్ ఫీ, ఇంటర్ యూనివర్సిటీ స్టూడెంట్ వెల్ఫేర్ ఫండ్ పేరుతో 1340 రూపాయలు వసూలు చేసేవారు, కానీ యూనివర్సిటీ అధికారులు ఏకపక్షంగా ఆ ఫీజులను 3250 రూపాయలకు పెంచారు, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఎన్నో కష్టాలకోర్చి విద్యనభ్యసిస్తున్న క్రమంలో భారీగా ఫీజుల పెంపు వారికి గుదిబండగా మారింది. ప్రభుత్వాలు యూనివర్సిటీ కి ఇవ్వాల్సిన నిధులను ఇవ్వకుండా యూనివర్సిటీని సమస్యల వలయంలోకి మరింత నేడుతుంటే, యూనివర్సిటీ అధికారులు విద్యార్థుల ఫీజులను భారీగా పెంచడంలో ఆంతర్యం ఏమిటని.? భారీగా పెరిగిన ఫీజుల మూలాన నిరుపేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని , స్కాలర్ షిప్స్, రియంబర్స్మెంట్స్ లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు భారీగా పెరిగిన ఫీజులు వారిని మరింత మానసిక ఇబ్బందిలోకి నెట్టేలా ఉందని ఇదే అదునుగా ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులను దోపిడీకి గురిచేస్తాయని కావున తక్షణమే పెంచిన ఫీజులను తగ్గించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు తెలిపారు.

వైస్ ఛాన్సలర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థుల వద్దకు వచ్చిన కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫీజులపై పునరాలోచన చేస్తామని, పెరిగిన ఫీజులను తప్పకుండా తగ్గిస్తామని, పాత ఫీజులనే కొనసాగిస్తామని విద్యార్థి సంఘ నాయకులకు, విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, ఆదర్శ్ కుమార్ ఉదయ్ ,అవినాష్ , పృధ్వి ,రాజు, హర్షవర్ధన్, మహేష్, శ్రీశైలం, హరీష్, మణికంత, చైతన్య, కృష్ణ, జై కృష్ణ, ప్రవళిక , త్రిష, కృష్ణవేణి, హర్షిత గోపిక, మానస, మంజుల, భవాని, హర్షిని , దీపిక, దివ్య, ప్రియాంక, వెన్నెల, తేజస్విని, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాం సాగర్ 2 వ దశకు మాజీ పార్లమెంటు సభ్యులు, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ భీం రెడ్డి నరసింహారెడ్డి(బి.యన్) పేరు పెట్టాలి

**యం.సి.పి.ఐ.(యు). తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్**

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

శ్రీరామ్ సాగర్ రెండో దశ కు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ పార్లమెంటు సభ్యులు, ఎం.సి.పి.ఐ(యు). పొలిట్ బ్యూరో సభ్యులు, అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి బి.ఎన్ పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈరోజు 13/10/2025 నా హైదరాబాద్ ఓంకార్ భవన్ ఎం.సి.పి.ఐ(యు) రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర నాయకత్వం మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎం.సి.పి.ఐ(యు). రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ మాట్లాడుతూ... నాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొదలై దానికి ప్రత్యక్షంగా నాయకత్వం వహించిన భీమిరెడ్డి నరసింహారెడ్డి నేతృత్వంలో దున్నేవానికే భూమి కావాలనే నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలు పంచిన గొప్ప చరిత్ర ఆనాటి పోరాటానికి ఉంది. ఆ పోరాటంలో భీమిరెడ్డి నరసింహారెడ్డి పేద ప్రజలకు వందలాది ఎకరాల భూములను పేద ప్రజలకు భూములు పంచడంతోపాటు వారికి సామాజిక ఆర్థిక రాజకీయ చైతన్యం కలిగించారు. ఇంతటి మహా ప్రదాత బి.ఎన్ మాజీ శాసనసభ్యులుగా,మాజీ పార్లమెంటు సభ్యులు గా సకల రంగాల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా వన్నె తెచ్చిన రాజకీయ దురంధరుడు అటు అసెంబ్లీలో - పార్లమెంటు లో మరియు ప్రజా క్షేత్రంలో గోదావరి జలాల ను వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లా ల ఎగువ ప్రాంతాల్లో 30 మండలాల్లో 4 లక్షల 30 వేల ఎకరాల కు తరలించటమే సాగునీరు, త్రాగునీరు సమస్య తీరుతుంది అని ముఖ్యంగా తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో గోదావరి జలాలే పంటలకు ఆదారం అని లేకుంటే ఈ ప్రాంతం ఎడారిగా మారుతుందని దశల వారిగా చట్టసభల్లో - ప్రజా క్షేత్రంలో పోరాడి సాధించిన బి.యన్ 1996 మార్చి 6 న తిరుమల గిరి ప్రగతి నగర్ వద్ద శంకుస్థాపన చేయడం జరిగింది. గోదావరి జలాలు సాధించే వరకు ఆ జలాలు నా గొంతులో పడ్డ తరువాత నే నాకు విరమణ అని చెప్పి సాధించిన కామ్రేడ్ బి.యన్ 2008 మే9 న అమరత్వం పొందారు. వారి సంతాప సభ సూర్యాపేట కు హాజరై నాడు మంత్రులు గా ఉన్న జానారెడ్డి , దిగవంత రాంరెడ్డి దామోదర్ రెడ్డి లే స్వయంగా యస్.ఆర్.యస్.పి రెండొవ దశకు బి.యన్ పెట్టుటకు కృషి చేస్తాం అని దానికి నిజమైన అర్హత బి.యన్ కి ఉంది అని ప్రకటించారు. ప్రభుత్వం లాంఛనాలు తో అంత్య క్రియలు నిర్వహించింది, రాష్ట్రపతి అవార్డు ఇచ్చి వీర పుత్రుని గా గౌరవించింది. కానీ కామ్రేడ్ బి.యన్ చిరకాల వాంఛ అయిన గోదావరి ప్రాజెక్టు నల్గొండ కు సాధించిన బి.యన్ అమరత్వం పొంది 17 సంవత్సరాల నుండి యంసిపిఐ(యు) పార్టీ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి పలుసార్లు తీసుకుని వెళ్ళిన నిర్లక్ష్యం చేయడం జరిగింది. నైజాం నైవాబును పొగుడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ను తేలిక చేసి మాట్లాడిన కే.సి.ఆర్ వైఖరిని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు గా సర్వస్వం త్యాగం చేసిన కామ్రేడ్ బి.యన్ కే.సి.ఆర్ విధానం సరి కాదు అన్నందుకు గత పది సంవత్సరాల పాలనలో పట్టించు కోలేదు. నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణించగా అదికార దుర్వినియోగం తో గోదావరి జలాల సాధనలో ప్రాముఖ్యత లేని వారి పేరు పెట్టడం చరిత్రను వక్రీకరించటమే కాకుండా నల్గొండ గుండె చప్పుడు బి.యన్ నే నల్గొండ, నల్గొండ నే బి.యన్ అని రాజకీయాలకు అతీతంగా ప్రజా మన్నను పొందిన నాయకత్వం ను ఈ ప్రభుత్వం అవమానం చేయడమే. వీర తెలంగాణ రైతాంగ సాయుధ యోధుడు గా, ఊదరబాంబు సృష్టించిన వ్యూహ కర్తగా, చాకలి (చిట్యాల)అయిలమ్మ ను కాపాడి, విసునూరు దేశ్ ముఖుల, రజాకార్ల సైన్యం ముష్కర క్యాంపు లతో తీవ్రమైన చిత్రహింసలకు గురై ఆసనాల లో బీర్ సీసాలో తో, తుపాకుల మడమలతో, రోకలి బండల థర్డ్ డిగ్రీ చిత్రహింసలకు గురై చెవులు ఇతర ముఖ్యమైన భాగాలన్నీ తీవ్రమైన దెబ్బలకు గురి చేసి, చెవుడు వచ్చే విధంగా రక్తం కారె దెబ్బలు కొట్టిన వీర తెలంగాణ యోధుడుగా దేశభక్తుడు గా కామ్రేడ్ బి.యన్ చివరి వరకు జీవించి వీర మరణం పొందారు. ఆ లాంటి త్యాగధనుల ను రాజకీయాలకు అతీతంగా గౌరవించాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం లు విస్మరిస్తే చరిత్ర క్షమించదు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి నిన్న సూర్యాపేట లో చేసిన ప్రకటన వెనుకకు తీసుకుని అమరజీవి కామ్రేడ్ బి.యన్ పేరు యస్. ఆర్.యస్. పి 2 వ దశకు పెట్టాలని, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరును ఉపసహరించుకోవాలని ఎస్సి.పి తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ యం.సి.పి.ఐ(యు). తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని తెలియజేశారు. ఈ ప్రెస్ మీట్ లో వనం సుధాకర్ తో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు మైదం శెట్టి రమేష్, తుడుం అనిల్ కుమార్, తాండ్ర కళావతి తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థుల సక్సెస్‌కు కేరాఫ్ నారాయణ విద్యా సంస్థలు

**డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానాఇమ్రాన్ ముఖ్య అతిదులుగా మండల విద్యాధికారులు మనోజ్ కుమార్, నెహ్రు నాయక్**

**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

వరంగల్ జిల్లాలో జోనల్ స్థాయిలో ఐశ్వర్య కన్వెన్షన్ హాల్ హన్మకొండ లొ నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మాస్టర్ ఒరేంటర్ కాంటెస్ట్ కార్యక్రమం ఘనగా నిర్వహించినట్లు ప్రకటనలొ తెలిపారు,వరంగల్ జోనల్ స్థాయిలొ ఉన్న నారాయణ స్కూల్స్ కాజిపేట్ బ్రాంచ్, జనగాం బ్రాంచ్, హన్మకొండ బ్రాంచ్, హంటర్ రోడ్ బ్రాంచ్, నుండి విద్యార్థులు, తల్లి దండ్రులు పెద్ద మొత్తంలో దాదాపు 1500 మంది పాల్గొని ఉత్సాహ పూరిత వాతావరణం లొ విజయవంతం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా కాజిపేట్, హన్మకొండ మండల విద్యాధికారులు బి మనోజ్ కుమార్, జి నెహ్రు నాయక్ హాజరయారు, విరితో పాటు టీ రఘు అసిస్టెంట్ ప్రొపెసర్, స్కూల్ అసిస్టెంట్ లొ ఉన్నారు, గౌరవ అతిధిగా నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానఇమ్రాన్ హాజరై విద్యార్థిలను ప్రోత్సాహంచారు, జ్యోతి ప్రజ్వాలనాతో కార్యక్రమం మొదలయింది, ఈ కార్యక్రమం చామ్ప్, హైస్కూల్ విద్యార్థులు తమ యొక్క ప్రతిభను కనబరిచారు, కమ్యూనికేషన్ నై పుణ్యాల పై విద్యార్థులు ఫోటపోటీగా, అదేవిదంగా ఆట పాటలతో, నృత్యలోతో ఆనందోత్సవలా మధ్య కార్యక్రమం కొనసాగిందన్నారు గెలుపొందిన విద్యర్థులకు ప్రధమ ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు, ఈ సమావేశంలో నాలుగు బ్రాంచుల ప్రిన్సిపాల్స్ వి అలేఖ్య, ఫరహన, అనిత, మమత, జోనల్ కోఆర్డినేటర్స్ సాయి కృష్ణ, శ్యామల, శిరీష, వై స్ ప్రిన్సిపాల్స్ అకాడమిక్ డిన్స్, ఏ ఓస్ తదితరులు ఉన్నారు.




# క్రీడల్లోనూ వెల్ఫేర్ విద్యార్థినుల ప్రభంజనం

**హ్యాండ్‌బాల్‌లో చాంపియన్ టైటిల్ కైవసం చేసుకున్న టీ.ఎస్.డబ్ల్యు.ఆర్.డి.సి (డబ్ల్యు) వరంగల్ వెస్ట్ విద్యార్థులు**





**జై భీమ్ న్యూస్ ( హన్మకొండ )**

కాకతీయ యూనివర్సిటీ ఇంటర్‌కాలేజియేట్ టోర్నమెంట్ (వుమెన్) %-%2025 లో వెల్ఫేర్ విద్యార్థినులు తమ ప్రతిభను చాటారు. అక్టోబర్ 11 నుండి 13 వరకు బొల్లికుంటలోని వాగ్దేవి కాలేజీలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ, వరంగల్ వెస్ట్ విద్యార్థినులు హ్యాండ్‌బాల్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. జట్టు చూపిన సమన్వయం, క్రీడాస్ఫూర్తి, పట్టుదల విశేషంగా ప్రశంసలు అందుకుంది. విజేతలుగా నిలిచిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. గోలి శ్రీలత , సిబ్బంది అభినందించారు. "మన విద్యార్థినులు విద్యలోనే కాకుండా క్రీడలలోనూ తమ ప్రతిభను చాటడం గర్వకారణం. ఈ విజయం వారికి మరింత ఆత్మవిశ్వాసం నింపుతుంది" అని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ప్రజావాణికి 80 ఫిర్యాదులు





**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారదా తో పాటు అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీ.ఈ.ఓ రామిరెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. స్వీకరించిన 80 అర్జీలలో అధికంగా రెవెన్యూ 40, జి.డబ్ల్యూ.ఎం.సి 6, హౌసింగ్ 4, డి.ఆర్.డి.ఓ 4, మిగతా 26 దరఖాస్తులు వివిధ శాఖల దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందిస్తూ, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్. సత్య శారదా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులై వివిధ శాఖల్లో విధులు నిర్వర్తిస్తూ తల్లిదండ్రుల పోషణ బాధ్యతలను విస్మరించారని వృద్ధులైన తల్లిదండ్రులు ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోగా, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి వారి పిల్లలకు చారవాణిలో సంభాషించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి.డి గణపతి, ఆర్డీఓ ఉమారాణి, డిడబ్ల్యూ ఓ, డి.ఎం.హెచ్. ఓ డాక్టర్ సాంబశివరావు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 15 లక్షల వ్యయంతో కటాక్ష పూర్ కాజ్ వే నిర్మాణం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**కటాక్షపూర్ కాజ్ వే నిర్మాణం పై నేషనల్ హైవేస్, సాగునీటిపారుదల శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ) :**

వరంగల్ ములుగు ప్రధాన రహదారిలో ఉన్న కటాక్ష పూర్ కాజ్ వే నిర్మాణ పనులను రూ. 15 లక్షల వ్యయంతో చేపట్టనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కటాక్ష పూర్ కాజ్ వే నిర్మాణానికి సంబంధించి సాగునీటి పారుదల, జాతీయ రహదారుల శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కటాక్ష పూర్ చెరువులోకి వరద నీరు ఎక్కడి నుండి వస్తుందని, కాజ్ వే నిర్మాణం చేపట్టడానికి నీటి ప్రవాహాన్ని ఆపేందుకు ఉన్న అవకాశాలు, తదితర అంశాలపై సాగునీటిపారుదల, జాతీయ రహదారుల శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. కటాక్ష పూర్ చెరువులోకి ఎగువ ప్రాంతంలో ఉన్న మల్లంపల్లి వైపు నుంచి నీరు వచ్చి చేరుతుందని, దీంతో చెరువులో నీరు ఎక్కువగా ఉండి కిందకు ప్రవహిస్తుందని సాగునీటిపారుదల శాఖ అధికారులు కలెక్టర్ కు సమాధానం ఇచ్చారు. కటాక్ష పూర్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రతిరోజు చర్యలు చేపడుతున్నట్లు జాతీయ రహదారుల శాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పైనుండి వస్తున్న వరద నీరు కారణంగా రహదారి దెబ్బతింటుందని పేర్కొన్నారు. కాజ్ వే నిర్మాణానికి ఎన్ని రోజుల సమయం పడుతుందని ఇరు శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ కటాక్ష పూర్ వద్ద ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు తప్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నీటి ప్రవాహాన్ని మళ్లించడం ద్వారానే కాజ్ వే నిర్మాణ పనులు సాధ్యమవుతుందన్నారు. కాజు వే నిర్మాణం కోసం కటాక్ష పూర్ చెరువు పై నుండి వస్తున్న నీటి ప్రవాహాన్ని ఎలా కట్టడి చేయవచ్చునో సాగునీటి పారుదల శాఖ అధికారులు సమగ్ర వివరాలను అందజేయాలన్నారు. వీలైనంత తొందరగా కాజ్ వే నిర్మాణ పనులు పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జాతీయ రహదారుల శాఖ డి.ఈ కిరణ్ కుమార్, ఏ.ఈ చేతన్, సాగునీటిపారుదల శాఖ డి.ఈ సునీత, ఏ.ఈ వేణుగోపాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కమలాపూర్‌లో భారీ సాయం కుంభకోణం

**రూ.1.86 కోట్ల స్వాధీనం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కమలాపూర్ మండలంలోని సాంబశివ డ్రై మిల్‌లో జరిగిన భారీ సాయం కుంభకోణం వెలుగులోకి వచ్చింది. దాదాపు రూ.1.86 కోట్ల ప్రజా నిధులను మోసపూరితంగా విత్‌డ్రా చేసిన ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. సంబంధిత అధికారులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస్ అనే వ్యక్తి షాయంపేట మండల ఐకేపీ సెంటర్‌లో తప్పుడు పత్రాలు సిద్ధం చేసి, నకిలీ రైతుల పేర్లతో ట్రక్ ఫీడ్ సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో 12 మంది నకిలీ రైతుల పేర్లపై రూ.1.86 కోట్ల నిధులు విత్‌డ్రా చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ మోసం బయటపడడంతో ఆదివారం షాయంపేట పోలీస్ స్టేషన్‌లో ఏఓ సహా 21 మందిపై కేసులు నమోదు చేశారు. నిందితుడు శ్రీనివాస్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సమాచారం. అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయని తెలుస్తోంది. పోలీసులు సంబంధిత ఖాతాలను, పత్రాలను స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఐకేపీ సెంటర్, డ్రై మిల్ నిర్వహణలో ఉన్న లావాదేవీలపై కూడా విచారణ జరుగుతోంది. అధికారులు ఈ కుంభకోణంలో మరికొంతమంది ఉద్యోగులు, మధ్యవర్తులు పాత్ర ఉందా అన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు. జిల్లా పరిపాలన అధికారులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా నిధులను దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎవరూ తప్పించుకోలేరు అని అధికార వర్గాలు స్పష్టం చేశాయి. బెజ్జంకి శ్రీనివాస్ పరారీలో ఉండగా, ఆయనను అరెస్ట్ చేయడానికి పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## పోలీస్ శాఖను మూసేయడం మంచిది

**ఆదేశాలు ఇచ్చినా అమలు చేయకపోతే ఎలా**
**పరకామణి విచారణ సందర్భంగా హైకోర్టు ఆగ్రహం**

**అమరావతి,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖను మూసివేయడం మేలని ఏపీ హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో డీజీపీ, పోలీసు శాఖ నిద్రపోతోందని.. పోలీసు వ్యవస్థ పనిచేసేది ఇలాగేనా అని ప్రశ్నించింది. తిరుపతి పరకామణి కేసు విచారణ సందర్భంగా పోలీసు శాఖ పనితీరుపై హైకోర్టు ఆగ్రహించిందది. రికార్డులు సీజ్ చేయమని సెప్టెంబర్ 19వ తేదీన ఉత్తర్వులు ఇచ్చినా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించింది. సీఐడీలో ఐజీ పోస్టు లేదనే కారణంతో ఆదేశాలు అమలు చేయరా..? అని నిలదీసింది. నిబద్ధత ఉంటే ఐజీ స్థాయి అధికారిని నియమించి రికార్డులు సీజ్ చేయమని డీజీపీ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చేవారని స్పష్టం చేసింది. ఈ కేసు దర్యాప్తులో కీలకమైన రికార్డులను సీజ్ చేయడంలో డీజీపీ విఫలం అయ్యారని ÷ర్ అయింది ఏపీ హై కోర్టు. ఆధారాలను తారుమారు చేసేందుకు వీలుగా తప్పు చేసిన వారికి పోలీసులు సహకరించారని ఆరోపించింది. పోలీసు శాఖ చర్యలే ఈ కేసులో ఎంత నిజాయితీగా వ్యవహరించాయో చెబుతున్నాయని ఎద్దేవా చేసింది. రికార్డులు సీజ్ చేసి హైకోర్టు ముందు ఉంచాలని సీఐడీ డీజీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ విచారణ అక్టోబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. పరకామణిలో అక్రమాలపై ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది ఏపీ హైకోర్టు.

## సోషల్ మీడిలో రక్షణశాఖ ఫోటోలు

**కాంట్రాక్ట్ వర్కర్ రవి అరెస్ట్**

**అనకాపల్లి,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

రక్షణశాఖకు సంబంధించిన ఫొటోలు గానీ వీడియోలు గానీ బయట పెట్టడం నేరం. అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటారు. అనకాపల్లికి చెందిన ఓ వ్యక్తి రక్షణశాఖకు సంబంధించిన కొన్ని ఫొటోలు, వీడియోలు ఏకంగా సోషల్ మీడియాలో పెడుతున్నాడు. ఇది గమనించిన పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. అనకాపల్లి జిల్లా అచ్చుతాపురంకు చెందిన బి రవి(36) ఐటిఐ పూర్తి చేసి డాక్ యార్డ్ షిప్ బిల్డింగ్ వద్ద కాంట్రాక్టర్ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. సబ్ మెరైన్, యుద్ధ నౌకలు, తూర్పు నావిక దళానికి చెందిన ఫొటోలను వెబ్ సైట్ లో పెడుతున్నాడు. నేవి ఇంటెలిజెన్స్ అధికారులకు ఈ విషయం తెలిసింది. దీంతో రవిని వాళ్లు అదుపులోకి తీసుకున్నారు. రవిని మల్కాపురం పోలీసులుకు నావెల్ ఇంటెలిజెన్స్ అధికారులు అప్పగించారు. మల్కాపురం సిఐ గొల గాని అప్పారావు ఈ కేసును విచారిస్తున్నారు. పాకిస్థాన్ పై ఆపరేషన్ సింధూర్ తర్వాత రక్షణ శాఖ విషయంపై అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. మన దేశ రక్షణ వ్యవస్థ ఇన్ఫర్మేషన్ ను పాకిస్థాన్ కు తెలియజేస్తున్న చాలా మంది యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లను ఇప్పటికే అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు పెట్టొద్దని ఇప్పటికే ప్రభుత్వం చెబుతున్నా కొందరు ఇలాంటి పనులతో కటకటాల పాలవుతున్నారు.

## జైళ్లశాఖ పనితీరు అద్భుతం

**ఖైదీలకు బీమా..కుటుంబ సభ్యులకు రుణాలు**
**ఖైదీల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లల్లో చదువులు**
**చర్లపల్లి జైలను సందర్శించిన కేంద్రమంత్రి**
**డిజి సౌమ్యా మిశ్రాను అభినదించిన మంత్రి బండి సంజయ్**

**హైదరాబాద్,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

ఖైదీల సంక్షేమంలో చర్లపల్లి జైలులో చేపడుతున్న సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఖైదీలకు బీమా సౌకర్యం కల్పించడంతోపాటు, వారి కుటుంబ సభ్యులకు వడ్డీలేకుండా రుణ సదుపాయం కల్పించడం అభిందనీయమన్నారు. మహిళా ఖైదీల పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చదవిస్తూ ఫీజులను కూడా జైళ్ల శాఖ చెల్లించడం గొప్ప విషయమన్నారు. ఈ విషయంలో జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా విజన్ ను అభినందించకుండా ఉండలేమన్నారు. కస్టడీ-కేర్-కరక్షన్ కు సౌమ్య మిశ్రా నిజమైన ఆచరణ రూపమిస్తున్నారని చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం చర్లపల్లి జైలును సందర్శించారు. జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రాతోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. చర్లపల్లి జైలులో చేపట్టిన అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి పరిశీలించారు. ఖైదీల కోసం ఏర్పాటు చేసిన ఇండస్ట్రీలను, వారు తయారు చేస్తున్నఉత్పత్తులను అడిగి తెలుసుకున్నారు. గోశాలను సందర్శించారు. గోవులకు స్వయంగా తన చేతితో మేత తిన్పించారు. ఒక లేగ ఆవుకు 'క్రిష్ణ' అంటూ నామకరణం చేశారు. జైలు ఆవరణలో ఏర్పాటు చేసిన రిక్రియేషన్ క్లబ్, బంతి పూలవనాన్ని సందర్శించారు. తేనె టీగలతో తేనె ఏ విధంగా పడుతున్నారనే విషయాన్ని స్వయంగా తిలకించారు. అనంతరం ఖైదీల కోసం జైళ్ల శాఖ చేపట్టిన సంస్కరణలను కేంద్ర మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఖైదీల సంక్షేమం, చర్లపల్లి జైలు అభివృద్ధి విషయంలో జైళ్ల శాఖ డీజి విజన్ అద్భుతమని కేంద్ర మంత్రి కొనియాడారు. ఇతర రాష్ట్రాల జైళ్ల శాఖలు సైతం చర్లపల్లి జైలును సందర్శించి సంస్కరణలు అమలు చేసేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఖైదీలు తయారు చేస్తున్న ఉత్పత్తులు నాణ్యమైనవిగా ఉన్నందున హైదరాబాద్ లో 'ప్రత్యేకంగా మేళా' నిర్వహించి ఆయా ఉత్పత్తులు ప్రజలకు అందించాలని సూచించారు. జైళ్ల శాఖకు కేంద్రం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా, చర్లపల్లి జైలు సూపరింటెండ్ శివకుమార్ గౌడ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 25 ఏళ్ల క్రితం చర్లపల్లి జైలును నిర్మించారని నాటి నుండి నేటి వరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చర్లపల్లి జైలు అభివృద్ధి కోసం ఇప్పటి వరకు రూ.11.60 కోట్లు మంజూరు చేయగా, రూ. 11.30 కోట్లు ఖర్చు చేసి వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు. సౌమ్య మిశ్రా జైళ్ల శాఖ డీజీగా బాధ్యతలు చేపట్టిన తరువాత విప్లవాత్మకంగా సంస్కరణలు చేపట్టారన్నారు. ఖైదీల కుటుంబ సభ్యులకు వీడియో లింక్ ద్వారా తాము ఉన్న ప్రాంతాల నుండే మాట్లాడే (ములాఖత్) అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. ఖైదీలకు బీమా సౌకర్యాన్ని వర్తింపజేసినట్లు పేర్కొన్నారు. ఖైదీలు చదువుకునేందుకు విస్తృత అవకాశాలు కల్పించడంతోపాటు చదవు పూర్తయ్యాక డిగ్రీలు కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. ఖైదీల ఆరోగ్యంపైనే ప్రత్యేక ద్రుష్టి సారించామని, నిష్ణాతులైన డాక్టర్లను నియమించినట్లు పేర్కొన్నారు. ప్రతి రోజు సగటున 150 మంది వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారని, ప్రతి రోగికి ప్రత్యేక హెల్త్ ప్రొ÷ల్ ను రూపొందించినట్లు వివరించారు. ఖైదీలకు ప్రతిరోజు యోగా, ధ్యానం, పీఈటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖైదీలకు స్కిల్ డెవలెప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రత్యేక శిక్షణ ఇచ్చి వివిధ రంగాల్లో ప్రత్యేకంగా ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఖైదీలు విడుదలైన తరువాత పెట్రోలు బంకుల్లో ఉద్యోగాలు కల్పిస్తూ ప్రతి నెలా రూ.18 వేల చొప్పున కనీస వేతనాలు చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. అట్లాగే జైళ్ల శాఖ సిబ్బంది సంక్షేమం, ఆరోగ్యం, క్రీడా విషయాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. క్రీడా పోటీల్లో తెలంగాణ జైళ్ల శాఖ అధికారులు అగ్రగామిగా నిలుస్తున్నారని తెలిపారు. జైళ్ల శాఖ అందిస్తున్న సేవలు, చేస్తున్న అభివృద్ధికి గాను ప్రతిష్టాత్మకమైన స్కోడా అవార్డు వచ్చినట్లు వివరించారు.




## కే.యూ వి.సి ని కలిసిన ఫిజికల్ ఎడ్యుకేషన్ నూతన కార్యవర్గం





**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్) :**

కాకతీయ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ అసోసియేషన్ ఎన్నికలలో గెలుపొందిన అసోసియేషన్ బాధ్యులు మర్యాద పూర్వకంగా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ వై. వెంకయ్య, యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. మనోహర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఉపకులపతి, రిజిస్ట్రార్లు మాట్లాడుతూ వ్యాయామ విద్య అభివృద్ధి, క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలను కల్పించుటకు స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. కలిసిన వారిలో ప్రెసిడెంట్ డాక్టర్ జె. సోమన్న, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. సునీల్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ కుమారస్వామి, బి.రమేష్, సహాయ కార్యదర్శులు మట్టెడ కుమార్, కె. మధుకర్, కార్యవర్గ సభ్యులు అంబాల రాజేష్, వై. సుమన్, ఎం.డి అఫ్జల్, పి. కిషన్, ఎల్.వెంగల రావు, ఏ. రాజు, బి.వెన్నెల భాయ్, డి. అరుణ తదితరులు పాల్గొన్నారు.

## కే.యూ వి.సి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఫార్మసీ పూర్వ విద్యార్థి రాజు తోట




**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్) :**


కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ పూర్వ విద్యార్థి, ప్రవాస భారతీయుడు, అమెరికా లోని ప్రముఖ ఫార్మసీ పారిశ్రామికవేత్త రాజు తోట, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు, విశ్వవిద్యాలయ ఫార్మసీ గోల్డెన్ జూబిలీ కి సంబందించిన వివరాలు చర్చించారు, రాజు తోట ను శాలువా, జ్ఞాపిక తో సన్మానించారు, పలువురు ఫార్మసీ విభాగ ఆచార్యులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి 80అర్జీలు



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ) :**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 80 అర్జీలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన వినతులపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులను వాటి పరిష్కారానికి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డిఆర్డివో మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలకు రేవంత్ మంగళం

**వారికి చెక్ పెట్టాలంటే బిఆర్ఎస్ గెలవాలి**
**కారు-బుల్డోజర్ ఫైట్‌లో మనదే గెలుపు**
**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**



**హైదరాబాద్,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

బుల్డోజర్ పాలనను అడ్డుకోవడానికి కారుకు ఓటేయాలని కెటిఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజకీయంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలనే ఆకాంక్ష ప్రజల్లో ఉందని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్‌లో మన గెలుపు ఖాయం, మెజార్టీ తెచ్చుకోవడమే మన చేతుల్లో ఉందని తాజాగా జరిగిన సభలో ఆయన వ్యాఖ్యానించారు. ఈ నెల రోజులు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ చేసిన మోసం ప్రజలకు చెప్పాలని.. కారు, బుల్డోజర్ మధ్య యుద్ధం జరుగుతుందని, రాష్ట్రం అంతా జూబ్లీహిల్స్ వైపు చూస్తోందని ఆయన అన్నారు. అలాగే అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇస్తామని రేవంత్ రెడ్డి ఒక కాగితం ఇచ్చాడు. కానీ, కోర్టు కేసులో ఉన్న అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ రావడం అసాధ్యం అన్న విషయం రేవంత్‌కే తెలుసునని ఎద్దేవా చేశారు. ఇది కేవలం ఓట్ల కోసమే చేస్తున్న రాజకీయ నాటకమని, గెలవలేక పక్క దారులు పడుతున్నారని ఆయంబ విమర్శలు గుప్పించారు. ఒక్క ఇంట్లోనే 40 దొంగ ఓట్లు రాయించుకున్నారని విమర్శించారు. గత ఎమ్మెల్యే గోపీనాథ్ మరణంపై ఆయన సంతాపం వ్యక్తం చేస్తూ.. ఆ కుటుంబం అనాధ కాదు. ఆ కుటుంబానికి మేమందరం అండగా ఉన్నాం. ఈరోజు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరం జూబ్లీహిల్స్‌లో వారికి బలం ఇవ్వడానికి వచ్చాం అని అన్నారు. ఇక జూబ్లీహిల్స్‌లో పోరు మొదలైందని.. ప్రజలు మన దిక్కు ఉన్నారని, నిజం మన దిక్కు ఉంది, ధర్మం మన దిక్కు ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ మోసం చేసినందుకు ప్రజలు స్వయంగా సమాధానం చెబుతారని.. మోసపోయిన ప్రజలు, ముఖ్యంగా మహిళలు, ఈసారి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని పేర్కొన్నారు. ఈ నెల రోజులు ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి నిజం చెప్పాలని.. జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగరడం మనందరి లక్ష్యం కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పెద్దలు ముసలమ్మలకు, ముసలయ్యలకు నెలకు రూ.4000 ఇస్తామని చెప్పారు. ఇప్పుడు 24 నెలలు గడిచాయి.. ఒక్క పైసా ఇచ్చారా? బాకీ మొత్తం రూ.48,000 అయ్యింది. అలాగే 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పిన హామీ కూడా నెరవేర్చలేదు. నిరుద్యోగ భృతి, మహాలక్ష్మి పథకం అన్నీ మాటలకే పరిమితం అయ్యాయని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బాకీల లెక్కను ప్రజల ఇంటింటికీ తీసుకెళ్లాలి. ప్రతి ముసలమ్మకు రూ.48,000, ప్రతి మహిళకు రూ.50,000 బాకీ ఉన్నదని బాకీ కార్డుతో చెప్పాలి. ఈ సారి కాంగ్రెస్ మోసానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కేటీఆర్ అన్నారు.

# చిరుత దాడిలో చిన్నారి మృతి

**వలవేసి చిరును పట్టేసిన అధికారులు**

**పుణె,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

పొలంలో పని చేస్తున్న తాతకు తాగునీరు తీసుకెళ్తున్న ఐదేళ్ల చిన్నారిపై చిరుత పులి దాడి చేసింది. ఈ ఘటన మహారాష్ట్రలోని పుణెలో చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పింపార్ఖేడ్ గ్రామంలో ఆదివారం తమ ఇంటి సమీపంలోని పొలంలో పని చేస్తున్న తాతకు మంచినీళ్లు ఇవ్వడానికి శివన్య శైలేష్ బొంబే అనే ఐదేళ్ల చిన్నారి వెళ్లింది. ఆ సమయంలో అక్కడే నక్కిఉన్న చిరుతపులి ఒక్కసారిగా చిన్నారిపై దాడి చేసి పొలాల్లోకి ఈడ్చుకుపోయింది. దీన్ని గమనించిన అక్కడే పనిచేస్తున్న కొందరు వ్యక్తులు కర్రలతో చిరుతను తరమడంతో కొద్ది దూరంలో చిన్నారిని వదిలి వెళ్లిపోయింది. వెంటనే ఆసుపత్రికి తరలించినా చిన్నారి మెడకు తీవ్ర గాయాలవడంతో ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు, అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. చిరుతపులిని గుర్తించడానికి కెమెరా ట్రాప్‌లను, థర్మల్ డ్రోన్‌లను ఉపయోగించామని.. 10 బోన్లు ఏర్పాటుచేశామని ఫారెస్ట్ డివిజన్ అధికారి పేర్కొన్నారు. సోమవారం ఉదయం చిరుత బోనుకు చిక్కిందని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు. స్థానికులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రాణనష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరారు.

# కొత్త మద్యం పాలసీపై పిటిషన్

**విచారణ 2వారాలకు వాయిదా**

**హైదరాబాద్,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో కొత్త మద్యం పాలసీపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అనిల్‌కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశాడు. ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల రుసుం పెట్టారని పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేశాడు. లాటరీలో షాపు దక్కకపోతే రూ.3 లక్షలు అబ్కారీ శాఖకే వెళ్తాయని.. డబ్బును తిరిగిచ్చేలా ఆ శాఖను ఆదేశించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశాడు. లిక్కర్ పాలసీపై జారీ చేసిన జీవోను కొట్టివేయాలని కోరాడు. దీనిపై ఆబ్కారీశాఖ కమిషనర్‌కు నోటీసులు జారీ చేస్తూ విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.

# ప్రధాని మోడీతో చంద్రబాబు భేటీ

**ఎపి పర్యటనకు ప్రత్యేకంగా ఆహ్వానం**

**న్యూఢిల్లీ,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. 45 నిమిషాల పాటు ఈ భేటీ జరిగింది. వివిధ అంశాలపై చర్చించారు. సీఎం వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. కర్నూలులో ఈ నెల 16న 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' కార్యక్రమానికి, విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు ప్రధానిని చంద్రబాబు ఆహ్వానించారు. ప్రజాసేవలో 25 ఏళ్లు గడిచిన సందర్భంగా ప్రధానికి అభినందనలు తెలిపారు. జీఎస్టీ సంస్కరణలపై ఏపీ తరఫున ప్రధానికి కృతజ్ఞతలు చెప్పినట్లు భేటీ అనంతరం చంద్రబాబు చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే 16న సిఎం శ్రీశైలం పర్యటన ఖరారు అయ్యింది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

# న్యాయ వ్యవహారాల్లోనూ సాంకేతికత

**అందిపుచ్చుకుని ముందుకు సాగాలి**
**లాఫెస్ట్ కార్యాక్రమం ప్రారంభించిన మంత్రి వివేక్**

**హైదరాబాద్,అక్టోబర్13(జై భీమ్ న్యూస్) :**

న్యాయరంగంలో సాంకేతికత విపరీతంగా పెరిగిందని.. ఇప్పుడు టెక్నాలజీ వాడి న్యాయపరమైన పత్రాలు రాయొచ్చు, అనాలిసిస్ చేయొచ్చని మంత్రి వివేక్ అన్నారు. టెక్నాలజీ తో పాటు హ్యూమానిటీ ఉండాలని.. ఎందుకంటే హ్యూమానిటీ లేకపోతే దీర్ఘకాలం ఏ రంగంలో నిలబడలేమని అన్నారు. బాగ్ లింగంపల్లిలోని అంబేద్కర్ లా కాలేజీలో విద్వత 2025 లా ఫెస్ట్ కి ముఖ్య అతిథిగా మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. అక్టోబర్ 13 నుంచి 16వ తేదీ వరకు జరగనున్న లా ఫెస్టివల్‌ను మంత్రి వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 1990లలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు 2020లలో పూర్తిగా మారిపోయాయని... న్యాయరంగంలో కూడా న్యాయమూర్తుల దృక్పథం, న్యాయవాదుల వైఖరి మారుతోందని అన్నారు. మనం కూడా వాటికి అనుగుణంగా మారాలని అన్నారు. నేను స్వయంగా ఒక ఇండస్ట్రియలిస్ట్ ని.. 5 లక్షల పెట్టుబడితో ప్రారంభించి, 2 వేల కోట్ల వ్యాపారం వరకు తీసుకువచ్చానని అన్నారు. ఇది సాధ్యమైంది కేవలం కష్టపడి, నిజాయితీగా పనిచేయడం వల్లే అని అన్నారు మంత్రి వివేక్. నేను మెడిసిన్ డాక్టర్, ఇండస్ట్రీ గురించి ఏమీ తెలియదు.. అయినా కానీ కామన్ సెన్స్, కష్టపడి పనిచేయాలనే ఆసక్తి వల్లే సాధించ గలిగానని అన్నారు.. ఏ రంగంలోనైనా విజయం కావాలంటే కష్టపడాలని, నిజాయితీగా ఉండాలని, మనుషుల సమస్యలు అర్థం చేసుకోవాలని అన్నారు. అంబేద్కర్ కళాశాల ఈ సారి దేశవ్యాప్తంగా విద్యార్థులను ఆహ్వానిస్తూ ఇలాంటి ఉత్సవం నిర్వహించడం గొప్ప విషయమని... కాకా కేవలం 10వ తరగతి చదివినవారు అయినా, పేదలకు విద్య అందించాలి, అవకాశాలు కల్పించాలి అన్న దృక్పథంతో ఉన్నారని అన్నారు. ఆ దృష్టిని ముందుకు తీసుకెళ్లడం మన బాధ్యత అని అన్నారు మంత్రి వివేక్. ఈ కళాశాల 80 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం ఒక గొప్ప ఆలోచన అని... ఇది పోటీని, కృషిని పెంచుతుందని అన్నారు మంత్రి వివేక్. మా కుటుంబం కార్మిక ఉద్యమం నేపథ్యంతో ఉందని... నేను కార్మిక శాఖ మంత్రిగా కొత్త చట్టాలపై పనిచేశానని... ముఖ్యంగా గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన రక్షణ ఉండేలా ఒక చట్టం రాబోతోందని అన్నారు. అలాగే పదేళ్లుగా పెరగని కనీస వేతనాల వ్యవస్థను సరిచేయడం కూడా జరుగుతోందని అన్నారు.



# వీధి బాలుర గృహంలో దారుణం

**చిన్నిపిల్లలపై పర్యవేక్షకుడి లైంగికదాడి**
**పోలీసుల అదుపులో నేరస్థుడు**

**హైదరాబాద్,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

సైదాబాద్ జైల్ గార్డెన్‌లోని ప్రభుత్వ వీధి బాలుర గృహంలో ఆరుగురు బాలురపై పర్యవేక్షకుడు రెహమాన్ లైంగిక దాడి చేశాడు. బాధితుల్లోని ఓ బాలుడి తల్లి సైదాబాద్ పోలీసులను ఆశ్రయించగా ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దసరా పండగకి ఇంటికి వచ్చి తిరిగి జువెనైల్ హోంకు వెళ్లనని ఓ చిన్నారి తల్లి వద్ద భోరున విలపించాడు. ఆరా తీయడంతో.. విషయం తెలిసింది. జువెనైల్ హోంలో సంరక్షకుడే అభంశుభం తెలియని బాలురపై అసహజరీతిలో తరచూ లైంగికదాడికి పాల్పడ్డాడు. మొదట బాధితుడు ఒక్కడే అనుకున్నారు.. పోలీసులు కూపీ లాగితే మరో అయిదుగురిపైనా లైంగిక దాడి చేసినట్లు తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు వైద్యుల పరీక్షల్లో బాలుడిపై లైంగిక దాడి జరిగినట్లు నిర్ధరణ అయింది. మిగిలిన ఐదుగురు మైనర్లకు కూడా పోలీసులు వైద్య పరీక్షలు చేయించనున్నారు. ప్రస్తుతం నిందితుడు రెహమాన్ పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

# అకాల వర్షంతో 6వేల కోళ్లు మృతి

**యాదాద్రి,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలంలో సోమవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లింది. పెద్దకొండూరు గ్రామ పంచాయతీ నక్కలగూడెంలోని కోళ్లఫారంలోకి భారీగా వర్షపునీరు చేరింది. దీంతో సుమారు 6వేల కోళ్లు నీటమునిగి మృతిచెందినట్లు కోళ్లఫారం యజమాని తెలిపారు. మరోవైపు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున వరి, పత్తి పంటలు నీటమునగడంతో రైతులకు నష్టం వాటిల్లింది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయామని అన్నారు.

# పెద్ద అంబర్‌పేటలో దొంగల బీభత్సం

**హైదరాబాద్,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

హయత్‌నగర్ పీఎస్ పరిధి పెద్ద అంబర్‌పేటలో దొంగలు బీభత్సం సృష్టించారు. సదాశివ గేటెడ్ కమ్యూనిటీలో రెండిళ్లలో చోరీ చేశారు. సెంట్రల్ లాక్ ఉన్న డోర్లు బద్దలు కొట్టి చోరీకి పాల్పడ్డారు. 5 కేజీల వెండి, 35 గ్రాముల బంగారం, రూ.60వేల నగదు, విలువైన చీరలను అపహరించారు. చోరీకి సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ ఘటనపై హయత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో ఈ ప్రాంత వాసుల్లో భయం నెలకొంది.

# మద్యం అదుపునకు కసరత్తు

**ఎమ్మెల్యే నిబంధనలు విధింపు**

**నల్లగొండ,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

ఎక్సైజ్ నిబంధనలకు తోడు నియోజకవర్గ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సొంత నిబంధనలు ఖరారు చేయడం మునుగోడు జిల్లా నియోజకవర్గంలో సంచలనంగా మారింది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిబంధనల పేరిట జారీ చేసిన అంశాలు చర్చనీయాంశంగా మారాయి. మునుగోడు నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, గట్టుప్పల్, నాంపల్లి, మర్రిగూడ, నాంపల్లి, చౌటుప్పల్, సంస్థన్ నారాయణపురం మండలాలలో వైన్ షాప్స్ టెండర్స్ వేసే ఆశావహులు టెండర్లు వేయాలంటే షరతులు పాటించాలని హుకుం జారీ చేశారు. షరతులు పాటించని వారు టెండర్స్ వేయవద్దని,వైన్ షాప్స్ నిర్వాహకులు ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే మద్యం అమ్మాలని సూచించారు. మండలానికి చెందిన స్థానికులు మాత్రమే టెండర్లు వేయాలని, ఇతర మండలానికి చెందిన వ్యక్తులు టెండర్లు వేయవద్దని స్పష్టం చేశారు. వైన్ షాప్‌లు ఊరి బయట మాత్రమే పెట్టాలని,వైన్ షాప్ కు అనుబంధంగా పర్మిట్ రూమ్ ఉండవద్దన్నారు. ముఖ్యంగా బెల్ట్ షాపులకు మద్యం అమ్మవద్దని , లాటరీ విధానంలో వైన్స్ షాప్ లు దక్కించుకున్న ఓనర్స్ సిండికేట్ కాకూడదని పేర్కొన్నారు.ఈ రూల్స్ రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీతో సంబంధం లేదని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, బెల్టు షాప్‌ల నిర్మూలన, మహిళల సాధికారతే తన ఉద్దేశమని పేర్కొన్నారు.

# మంథనిలో ఎటిసి కేంద్రం ఏర్పాటు

**రూ.45 కోట్లతో ఏటీసీ కేంద్రం,సామాజిక భవన నిర్మాణం**
**మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**

**పెద్దపల్లి,అక్టోబర్13(జై భీమ్ న్యూస్) :**

రాబోయే విద్యా సంవత్సరం నుంచి మంథనిలో ఏటీసీ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంథని ప్రాంతాన్ని సరస్వతి నిలయంగా అభివృద్ధి చేస్తానని శ్రీధర్ బాబు అన్నారు. మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంథనిలో రూ.45 కోట్ల వ్యయంతో నూతన ఏటీసీ కేంద్రం, సామాజిక భవనాల నిర్మాణాలకు రూ.10 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. పరిశ్రమల్లో అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించే దిశగా కేంద్రాలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా ఆధునీకీకరణ చేశామన్నారు. ఏటీసీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు అభిస్తాయని, ఇటీవలే కాటారంలో రూ.35 కోట్లతో ఏటీసీని ప్రారంభించమన్నారు. రామగిరి, కమాన్పూర్, ముత్తారం, మంథని మండలాలకు చెందిన 87 మంది లబ్దిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, 38 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్, మార్కెట్ ఛైర్మన్ వెంకన్న, ఆర్డీవో సురేష్, తహసీల్దార్ కుమారస్వామి పాల్గొన్నారు.

# కోట వినుత వీడియోలపై విచారణ జరపాలి

**శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ డిమాండ్**

**శ్రీకాళహస్తి,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన తన పైన కుట్ర జరుగుతోందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. మా కుటుంబం 45 ఏళ్లుగా శ్రీకాళహస్తి ప్రజలకు సేవలందిస్తోంది. 2019 ఎన్నికల్లో నాకు 71 వేలకుపైగా ఓట్లు వచ్చాయి. వైకాపా హవాలో అందరితో పాటు నేను కూడా ఓడిపోయాను. 2024లో కూటమి ప్రభుత్వం తరఫున నాకు టికెట్ ఇచ్చారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఆశీస్సుల వల్ల మంచి మెజార్టీతో గెలిచా. కోట వినుత దంపతులు డ్రైవర్ రాయుడును హత్య చేశారని తెలిసింది. ఘటన గురించి సీసీ ఫుటేజీలు వచ్చాయి. చెన్నై పోలీస్ కమిషనర్ కూడా వివరించారు‘ అని బొజ్జల పేర్కొన్నారు. అయితే శ్రీకాళహస్తి జనసేన ఇన్‌ఛార్జి కోట వినుత, ఆమె భర్త చంద్రబాబు ప్రైవేటుగా ఉన్న వీడియోలు పంపితే తనకు బొజ్జల సుధీర్‌రెడ్డి రూ.30 లక్షలు ఇస్తానని చెప్పారంటూ వినుత డ్రైవర్ రాయుడు గతంలో విడుదల చేసిన ఓ సెల్ఫీ వీడియో చర్చనీయాంశమైన నేపథ్యంలో ఆ వీడియోపై విచారణ జరిపించాలన్నారు. బెయిల్‌పై ఉన్న వినుత వీడియోలు విడుదల చేయడమేంటని ప్రశ్నించారు. డ్రైవర్ రాయుడు హత్య కేసుతో తమకెలాంటి సంబంధం లేదని శ్రీకాళహస్తి జనసేన మాజీ ఇన్‌ఛార్జ్ కోట వినుత వీడియో విడుదల చేసిన తరుణంలో బొజ్జల సుధీర్‌రెడ్డి స్పందించారు.

# టమాటాలకు నల్లమచ్చ తెగులు

**పండిన కాయలను చెత్తలో పారబోసిన రైతు**

**చిత్తూరు,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

వర్షలతో టమోటా పంటకు తెగులు వయాపించడంతో లక్షల విలువ చేసే టామాటలను ఓ రైతు చెత్తలో పారబోసాడు. ఈ ఘటన శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం ఎస్.బ్రాహ్మణపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. రైతు భాస్కర్ రెడ్డి రెండు ఎకరాల్లో రూ.3 లక్షల పెట్టుబడితో టమాటా పంటను సాగు చేశారు. వర్షాలు అధికంగా పడటంతో పంటకు నల్లమచ్చ తెగులు సోకింది. దీంతో రెండు రోజుల వ్యవధిలో ఏడు ట్రాక్టర్ల కాయలను తొలగించి రోడ్డు పక్కన పారబోశారు. తెగులు రాకపోయి ఉంటే ఇప్పుడున్న ధరల ప్రకారం రూ.3 లక్షలకు పైగా ఆదాయం వచ్చేదని, చివరికి పెట్టుబడి కూడా రాలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా వేల ఎకరాల్లో టమాటా పంట సాగులో ఉంది. సెప్టెంబరు నెల నుంచి ఇప్పటివరకు వర్షాలు కురుస్తుండడంతో నల్లమచ్చ తెగుళ్లు సోకాయి. ఈ విషయాన్ని శ్రీ సత్యసాయి జిల్లా ఉద్యాన శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లగా.. వాతావరణంలో తేమశాతం పెరిగినప్పుడు తెగులు వ్యాపిస్తుందని, బ్యాక్టీరియా ద్వారా టమాటా కాయపై నల్ల మచ్చలు ఏర్పడుతాయని వివరించారు.

# యుద్ధవిరమణ వేళ ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన







**పార్లమెంటులో ప్రసంగం..స్వాగగించిన ఎంపిలు**
**ప్రధాని నెతన్యాహుకు ట్రంప్ అభినందనలు**
**అమెరికా అండ ఎల్లవేళలా ఉంటుందని హామీ**

**టెల్‌అవీవ్,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

హమాస్‌తో యుద్ధ విరమణను స్వాగతిస్తూ, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసించారు. థాంక్యూ వెరీమచ్ బీబీ, గొప్పపని చేశావని ప్రధాని బెంజమిన్ నెతన్యాహును పొగిడారు. రెండేళ్లుగా తమ చెరలో ఉన్న బందీలను హమాస్ విడిచిపెట్టిన తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ చట్టసభలో మాట్లాడుతూ.. మధ్యప్రాచ్యంలో సరికొత్త చరిత్ర ఉదయిస్తోంది. ఈ పవిత్ర భూమిలో శాంతి వీచికలు వీస్తుండగా ఆకాశం నిర్మలంగా మారింది. తుపాకులు మూగబోయాయి. ప్రస్తుతం అమెరికాలో ఉన్న స్వర్ణయుగం ఇజ్రాయెల్‌లో ప్రారంభమైంది. బందీలు తిరిగివచ్చారు. ఈ మాట చెప్పడం ఎంతో బాగుంది. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి మేం సమయాన్ని వృథా చేస్తున్నామని చాలామంది అన్నారు. కానీ మేం సాధించాం అని ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచయుద్ధంలో యూదులపై నాజీలు సాగించిన నరమేధం హోలోకాస్ట్ తర్వాత యూదులపై జరిగిన అత్యంత దారుణంగా అక్టోబర్ 7 దాడులను అభివర్ణించారు. అమెరికా ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని బాధిత కుటుంబాలను ఉద్దేశించి పేర్కొన్నారు. అలాగే మధ్యప్రాచ్యంలో అమెరికా ప్రత్యేక రాయబారిగా ఉన్న స్టీవ్ విట్కాఫ్, తన అల్లుడు, సలహాదారుడు జేర్డ్ కుష్నర్‌ను ఈ సందర్భంగా కొనియాడారు. ఇజ్రాయెల్- హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో వీరు కీలకపాత్ర పోషించారు. అయితే ట్రంప్ మాట్లాడుతోన్న సమయంలో కొందరు ఎంపీలు నిరసన వ్యక్తంచేశారు. మారణహోమం అంటూ నినాదాలు చేశారు. దాంతో వారిని చట్టసభ నుంచి బయటకు పంపివేశారు. ఈ నిరసనలపై ట్రంప్‌నకు స్పీకర్ క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారమంతా గమనించిన ట్రంప్.. సమర్థవంతంగా పనిచేశారని చమత్కరించారు. దాంతో సభ్యులంతా చిరునవ్వులు చిందించారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. అక్కడ ఇజ్రాయెల్ చట్టసభ్యులు అగ్రరాజ్య అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. కాల్పులు ఒప్పందం చేసినందుకు గానూ.. రెండున్నర నిమిషాలు పాటు లేచి నిలబడి కరతాళధ్వనులతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఇజ్రాయెల్‌కు అమెరికా ఎప్పుడూ తోడుగా ఉంటుందని హామీనిచ్చారు. ఈ సమయంలో ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో కాస్త గందరగోళం నెలకొంది. ట్రంప్ మాట్లాడుతున్న సమయంలో పాలస్తీనా–ఇజ్రాయెల్ జాయింట్ పొలిటికల్ పార్టీకి చెందిన ఎంపీ ప్లకార్డు ప్రదర్శించారు. 'పాలస్తీనాను గుర్తించాలి' అంటూ నినాదాలు చేశారు.

# రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

**పిల్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం**
**ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలన ఆదేశం**

**న్యూఢిల్లీ,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

రాహుల్ చేసిన ఓట్ చోరీ వ్యాఖ్యలపై సిట్ విచారణ కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. రాహుల్ ఆరోపణలపై విచారణకు మాజీ జడ్జి సారథ్యంలో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిల్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్ ను ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. తాను ఫిర్యాదు చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని పిటిషనర్ అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దని.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది. భాజపా, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధానమంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఘాటు విమర్శలు చేశారు. త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదేవిధంగా ఓట్లు దొంగలించడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో ఓట్లు చోరీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందని.. బిహార్‌లో మాత్రం భాజపా, ఈసీని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని వ్యాఖ్యానించారు. కాగా రాహుల్ చేసిన ఆరోపణలు భాజపా నేతలు, ఎన్నికల కమిషన్ అధికారులు ఖండించారు. తాజాగా దీనిపై పిల్ వేయగా సుప్రీం తిరస్కరించింది. ఎన్నికల జాబితాలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయంటూ లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల పలు సందర్భాల్లో ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల జాబితా అవకతవకలపై ఆగస్టు 7న రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఉటంకిస్తూ న్యాయవాది, కాంగ్రెస్ సభ్యుడు రోహిత్ పాండే ఈ పిటిషన్ వేశారు. ఎన్నికల జాబితా సన్నాహకాలు, నిర్వహణ, పబ్లికేషన్ విషయాల్లో ఈసీ పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోర్టును ఆయన కోరారు. అర్థవంతమైన వెరిఫికేషన్, ఆడిట్, పబ్లిక్ స్క్రూటినీకి వీలుగా మెషీన్–రీడబుల్ ఫార్మెట్‌లో ఎన్నికల జాబితాను పబ్లిష్ చేయాలని కూడా కోరారు.



# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అక్రమాలు

**ఓటర్లను భయపెడుతున్న అధికార కాంగ్రెస్**
**ఎన్నికల సంఘానికి కెటిఆర్ ఫిర్యాదు**

**హైదరాబాద్,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలను కాంగ్రెస్ నేతలు ప్రలోభపెడుతున్నారని, ఓటర్లను భయపెడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు కాంగ్రెస్ పై రాష్ట్ర ఎన్నికల సంఘానికి సోమవారం బీఆర్కే భవన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో పలు అంశాలని కేటీఆర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ నేతలు పెద్ద కుట్రకు తెరలేపారని ఆక్షేపించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీ అవుతోందని అంటుంటే, జూబ్లీహిల్స్‌లో మాత్రం కాంగ్రెస్ నేతలే ఓటు చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 20 వేల దొంగ ఓట్లని సృష్టించారని ఫైర్ అయ్యారు. ఆధారాలతో సహా రాష్ట్ర ఎన్నికల సంఘానికి పిర్యాదు చేశానని తెలిపారు. కొవ్వూరి కార్తీక్ పేరుతో మూడు చోట్ల ఓట్లు ఉన్నాయని.. దీపక్ శర్మ అనే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. కింది స్థాయి అధికారులు కాంగ్రెస్‌తో కుమ్మక్కై దొంగ ఓట్లను సృష్టించారని మండిపడ్డారు. దొంగ ఓట్ల పైన విచారణ జరగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌తో కుమ్మక్కైన కింది స్థాయి అధికారులపైన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక నామినేషన్ ప్రక్రియ పూర్తి అయ్యేలోపు 20 వేల దొంగ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక జరగాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

# వెంకటేశ్ నాయుడి ఫోన్ గుట్టు

**విజయవాడ,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

మద్యం ముడుపుల కేసులో నిందితుడిగా ఉన్న వెంకటేశ్‌నాయుడి ఫోన్ తెరిచేందుకు ఏసీబీ కోర్టు పోలీసులకు అనుమతిచ్చింది. ఫోన్ తెరిచేందుకు అనుమతించాలని కేసు విచారణ చేస్తున్న సిట్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన విజయవాడ ఏసీబీ కోర్టు ఫోన్ తెరిచేందుకు అనుమతిచ్చింది. ప్రస్తుతం విజయవాడ జైలులో వెంకటేశ్‌నాయుడు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి వెంకటేశ్‌నాయుడు ప్రధాన అనుచరుడు. ఎఫ్ఎస్ఎల్‌లో మంగళవారం వెంకటేశ్‌నాయుడి ఫోన్ తెరవనున్నారు. దీంటలో అనేక వివరాలు, కాంటాక్ట్స్ బయటకు వచ్చే అవకాశం ఉంది.

# ఐపిఎస్ సంజయ్‌కు మరోమారు నిరాశ

**విజయవాడ,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

ఐపీఎస్ సంజయ్ కుమార్‌కు ఏసీబీ కోర్టులో నిరాశ ఎదురైంది. ఆయన బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసులో గతంలో సంజయ్‌పై కేసు నమోదైంది. సంజయ్ అగ్నిమాపకశాఖ డీజీ, సీఐడీ ఏడీజీగా పనిచేసినప్పుడు రూ.1.5 కోట్ల మేర ప్రభుత్వ నిధులు దుర్వినియోగమయ్యాయని విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగా ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

# ప్రజాసంక్షేమం లక్ష్యంగా కూటమి పాలన: ప్రత్తిపాటి

**కర్నూలు,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

కూటమి విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పార్టీ నాయకత్వం న్యాయం చేస్తుందని మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కూటమి సర్కార్ సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తోందని అన్నారు. గతంలో అరాచక పాలన సాగగా , కూటమి అందుకు భిన్నంగా ప్రజల కోసం పనిచేస్తోందన్నారు. పత్తికొండ తెదేపా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. మిగిలినవీ రాబోయే రోజుల్లో తప్పనిసరిగా అమలు చేసి తీరుతామన్నారు. జీఎస్టీ సరళీకరణ తర్వాత మొదటిసారిగా ఏపీలోని కర్నూలుకు ప్రధానమంత్రి మోదీ రావటం సంతోషకరమన్నారు. మోదీ సభను జయప్రదం చేయడానికి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# ములకలచెరువు నకిలీ మద్యంపై సిట్

**అమరావతి,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంలో దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సమగ్ర దర్యాప్తునకు నలుగురు అధికారులతో సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ అధిపతిగా ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్‌ను నియమించింది. సిట్ సభ్యులుగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్‌శర్మ, సీఐడీ ఎస్పీ కె.చక్రవర్తి, పోలీసు సాంకేతిక విభాగం ఎస్పీ మలికా గర్గ్ ఉండనున్నారు. నకిలీ మద్యం కేసుపై ఎక్సైజ్ పోలీసులు ప్రాథమిక దర్యాప్తు నివేదిక ఇచ్చారు. అక్రమ తయారీ, సరఫరా, పంపిణీపై సమగ్ర దర్యాప్తు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దర్యాప్తుపై 15 రోజులకోసారి పురోగతి నివేదిక ఇవ్వాలని పేర్కొంది. ఇదిలావుంటే అన్నమయ్య జిల్లా ములకలచెరువు నకిలీ మద్యం కేసులో మరొకరు అరెస్టయ్యారు. ఈ కేసులో ఏ22 చైతన్యబాబును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెద్దతిప్ప సముద్రం మండలంలోని ఆంధ్రావైన్స్‌లో అతడు పనిచేస్తున్నాడు. తంబళ్లపల్లె కోర్టులో చైతన్యను ఎక్సైజ్ పోలీసులు హాజరుపరిచారు. ఇప్పటికే ఈ కేసులో 13 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

# గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల పదోన్నతులు

**అధ్యయానికి పదిమంది మంత్రులతో కమిటీ ఏర్పాటు**

**అమరావతి,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల పదోన్నతులపై ఏపీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. పదోన్నతుల కల్పనపై అధ్యయనానికి మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసింది. మొత్తం 10 మంది మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ లో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, నారాయణ, డీఎస్‌బీవీస్వామి, అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవికుమార్, సంధ్యారాణి సభ్యులుగా ఉన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పదోన్నతులపై అధ్యయనం చేయాలని సబ్‌కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. ఇంటర్‌మీడియేటరీ పోస్టుల సృష్టిపై చర్చించాలని, ఒక వేళ పోస్టులను సృష్టించాలనుకుంటే.. పే స్కేల్ నిర్ణయించాలని ఆదేశించింది. ఇతర విభాగాల్లో ప్రమోషన్ ఛానల్ అంశంపై అధ్యయనం చేయాలని ఆదేశించింది. పదోన్నతుల ఖరారుకు ఆయా విభాగాలకు సూచనలు జారీ చేయాలని కోరింది. పదోన్నతుల తర్వాత ఖాళీలు భర్తీ చేసే పద్ధతిపైనా చర్చించాలని సూచించింది. వీలైనంత త్వరగా అధ్యయనం చేసి.. సిఫార్సులతో నివేదించాలని పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# శాంతి ఒప్పందంలో బందీల విడుదల

**స్వాగతించిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,అక్టోబర్13(జై భీమ్ న్యూస్):**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళికలో భాగంగా సజీవంగా ఉన్న 20 మంది ఇజ్రాయెలీ బందీలను హమాస్ విడుదల చేయడాన్ని ప్రధాని మోదీ స్వాగతించారు. పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేందుకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రెండేళ్లకు పైగా హమాస్ చెరలో ఉన్న బందీల విడుదలను స్వాగతిస్తున్నాం. బందీల స్వేచ్ఛ.. సంబంధిత కుటుంబాల ధైర్యానికి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్థిరమైన శాంతి ప్రయత్నాలకు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు దృఢ సంకల్పానికి గుర్తింపుగా నిలుస్తోంది. పశ్చిమాసియా ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు ట్రంప్ చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇస్తున్నాం‘ అని పేర్కొంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ట్రంప్ ప్రతిపాదిత శాంతి ప్రణాళిక తొలిదశలో భాగంగా ఇజ్రాయెల్, హమాస్‌లు ఇటీవల కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ క్రమంలోనే నేడు 20 మంది సజీవ బందీలను హమాస్ అప్పగించింది. 28మంది ఇజ్రాయెల్ పౌరుల మృతదేహాలను కూడా త్వరలోనే అప్పగించనుంది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ కూడా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది.ం



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem



# 'కె ర్యాంప్' మూవీతో సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్న అందాల భామ

ఒకప్పుడు తెలుగు తెరపై తన గ్లామర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న ముంబై భామ కామ్నా జెఠ్మలానీ సుమారు 12 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ టాలీవుడ్‌లోకి పునరాగమనం చేస్తున్నారు. యువ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం 'కె ర్యాంప్' ద్వారా ఆమె తన సెకండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించబోతున్నారు. జెనీలియా, భూమిక, లయ వంటి సీనియర్ హీరోయిన్లు తిరిగి సినిమాల్లోకి వస్తున్న ట్రెండ్‌లో ఇప్పుడు కామ్నా కూడా చేరారు. ఈ వార్త ఆమె అభిమానులకు, సినీ ప్రియులకు ఆసక్తిని కలిగిస్తోంది. 2005లో 'ప్రేమికులు' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయమైన కామ్నా జెఠ్మలానీ, గోపీచంద్‌తో కలిసి నటించిన 'రణం' చిత్రంతో ఒక్కసారిగా స్టార్‌డమ్ సంపాదించుకున్నారు. ఆ సినిమా విజయం తర్వాత ఆమెకు యువతలో మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ తర్వాత 'కింగ్', 'సైనికుడు' వంటి కొన్ని చిత్రాల్లో కనిపించినప్పటికీ, ఆమె కెరీర్ ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదు. చివరగా 2013లో విడుదలైన 'శ్రీ జగద్గురు ఆదిశంకర' చిత్రంలో ఆమె వెండితెరపై కనిపించారు. అప్పటి నుంచి సినిమాలకు పూర్తిగా దూరంగా ఉన్నారు. తన కెరీర్ నెమ్మదించిన సమయంలో, కామ్నా జెఠ్మలానీ తన వ్యక్తిగత జీవితంపై దృష్టి పెట్టారు. 2014 ఆగస్టు 11న బెంగళూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సూరజ్ నాగ్‌పాల్‌ను ఆమె వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత సినిమా అవకాశాలు తగ్గుతాయనే ఉద్దేశంతో ఆమె తన వివాహ విషయాన్ని కొంతకాలం గోప్యంగా ఉంచినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. వివాహం తర్వాత పూర్తిగా నటనకు దూరమైన ఆమె, ఇన్నేళ్ల తర్వాత మళ్లీ 'కె ర్యాంప్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ చిత్రంలో ఆమె పాత్ర ఎలా ఉండబోతుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్న 'కె ర్యాంప్' చిత్రాన్ని రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం సరసన యుక్తి తరేజ హీరోయిన్‌గా నటిస్తుండగా, చైతన్ భరద్వాజ్ సంగీతం సమకూరుస్తున్నారు. చిత్ర బృందం ఈ సినిమాను దీపావళి పండుగ కానుకగా అక్టోబర్ 18న థియేటర్లలో విడుదల చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వస్తుండటంతో, ఈ సినిమా కిరణ్ అబ్బవరం కెరీర్‌లో మరో విజయాన్ని అందిస్తుందని ఆయన అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాతో కామ్నా జెఠ్మలానీ సెకండ్ ఇన్నింగ్స్ ఎంతవరకు విజయవంతమవుతుందో వేచి చూడాలి.



# వారిది ఒక్కొక్కరిది ఒక్కో స్టయిల్: ప్రియమణి

ప్రముఖ నటి ప్రియమణి... బాలీవుడ్ అగ్రనటులు షారుఖ్ ఖాన్, అజయ్ దేవగణ్, మనోజ్ బాజ్‌పేయిలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ ముగ్గురూ వారి వారి జోనర్లలో సూపర్‌స్టార్లని, అయితే ఒక్కొక్కరి పనితీరు పూర్తి భిన్నంగా, ఎంతో విలక్షణంగా ఉంటుందని ఆమె అన్నారు. ఇటీవల ఐఏఎన్ఎస్ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాలను పంచుకున్నారు. స్టార్ హీరోలతో పనిచేసిన అనుభవం గురించి అడిగిన ప్రశ్నకు ప్రియమణి స్పందిస్తూ, "వారికి వారే సూపర్‌స్టార్లు. ఒక్కొక్కరి వర్కింగ్ స్టైల్ చాలా ప్రత్యేకంగా ఉంటుంది. నా కెరీర్ ప్రారంభంలోనే అంతటి గొప్ప నటులతో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మళ్లీ అవకాశం వస్తే తప్పకుండా వారందరితో కలిసి పనిచేయాలని ఉంది," అని తన మనసులోని మాటను బయటపెట్టారు. వారు ఈ స్థాయికి చేరుకోవడానికి ఎంతో కష్టపడ్డారని, వారి విజయాలకు వారు పూర్తిగా అర్హులని ప్రియమణి కొనియాడారు. వారికి ఎల్లప్పుడూ మంచి జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రియమణి ఇటీవలే అట్లీ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'జవాన్'లో షారుఖ్ ఖాన్‌తో కలిసి లక్ష్మి అనే కీలక పాత్రలో నటించారు. అలాగే, భారత ఫుట్‌బాల్ కోచ్ సయ్యద్ అబ్దుల్ రహీమ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన 'మైదాన్' చిత్రంలో అజయ్ దేవగణ్‌కు జోడీగా కనిపించారు. ఇక మనోజ్ బాజ్‌పేయితో కలిసి ఆమె నటించిన 'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్ ఎంతటి ఆదరణ పొందిందో తెలిసిందే. ఇందులో ఆమె పోషించిన సుచిత్ర తివారీ పాత్రకు మంచి పేరు వచ్చింది. త్వరలో రాబోతున్న 'ది ఫ్యామిలీ మ్యాన్ 3' సీజన్‌లో కూడా ప్రియమణి తన పాత్రలో మళ్లీ కనిపించనున్నారు.

# మరో 4 రోజుల్లో 'కె ర్యాంప్' ప్రీమియర్స్

దీపావళికి కిరణ్ అబ్బవరం నవ్వుల విందు!

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త చిత్రం 'కె ర్యాంప్' విడుదలకు సమయం దగ్గరపడింది. ఈ సినిమా థియేటర్లలోకి రావడానికి ముందే ఓవర్సీస్‌లో సందడి చేయబోతోంది. మరో నాలుగు రోజుల్లో, అంటే అక్టోబర్ 17న, విదేశాల్లో ఈ చిత్ర గ్రాండ్ ప్రీమియర్ షోలు ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించడంతో సినిమాపై ఆసక్తి నెలకొంది. భారత్‌లో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న 'కె ర్యాంప్' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ప్రఖ్యాత డిస్ట్రిబ్యూషన్ సంస్థ ప్రత్యంగిర సినిమాస్ ఈ చిత్రాన్ని ఓవర్సీస్‌లో విడుదల చేస్తోంది. పండుగ సీజన్‌లో కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే లక్ష్యంతో పూర్తిస్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. జైన్స్ నాని దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం సరసన యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రముఖ హాస్యనటుడు వెన్నెల కిశోర్ ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. హాస్య మూవీస్ పతాకంపై రాజేష్ దండా, శివ బొమ్మక్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులలో అంచనాలను పెంచాయి. పండుగకు నవ్వులు పంచేందుకు 'కె ర్యాంప్' సిద్ధమవుతోంది.

